
పవన్..అభివాదం
బహిరంగ సభలో పవన్ అభివాదం.. పుష్పగుచ్ఛం అందజేస్తున్న రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

ఘనంగా షష్ఠి వేడుకలు 8

- సుబ్రహ్మణ్యేశ్వరుడిని దర్శించుకున్న భక్తులు
- తెల్లవారుజామునే ఆలయాలకు బారులు


కాకినాడ బాలాత్రిపుర సుందరి ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామి


గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక అలంకారం


సామర్లకోట కుమారరామ భీమేశ్వర ఆలయంలో సుబ్రహ్మణ్య షష్ఠి పూజలు

మీ కోసమే వచ్చామయ్యా: రాజోలు నియోజకవర్గం శివకోడులో బహిరంగ సభకు హాజరైన ప్రజానీకం



జన..పవనాలు

అడుగడుగునా నీరాజనం

- 4 గంటల పాటు పర్యటన
- అభిమానుల ఎదురుచూపులు
- సమస్యల పరిష్కారానికి చర్యలు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

(అమలాపురం-ఆంధ్రజ్యోతి)

పవన్ వచ్చారు.. హామీలిచ్చారు.. మీకు అండగా నేనున్నా.. మీ సమస్యలన్నీ పరిష్కరిస్తానంటూ భరోసానిచ్చారు.. ఏపీ డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారిగా రాజోలు నియోజకవర్గంలో పర్యటించిన పవన్‌కల్యాణ్‌కు జనం అడుగడుగునా నీరాజనం పలికారు. మలికిపురం మండలం గూడపల్లిలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు బుధవారం ఉదయం 10.30 గంటలకు చేరుకున్న ఆయన తిరిగి శివకోడులో బహిరంగ ముగించుకుని నాలుగు గంటల అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు హెలికాప్టర్‌లో అమరావతి పయనమై వెళ్లారు. గూడపల్లిలో హెలికాప్టర్ దిగిన తరువాత కేశనపల్లి వంతెన పై నుంచి ఉప్పునీటితో చనిపోయిన కొబ్బరిచెట్లను పరిశీలించి గంటన్నర సేపు రైతులతో ముఖాముఖిగా ముచ్చటించారు. శంకరగుప్తం డ్రెయిన్ మూలాలను అడిగి తెలుసుకుని 45 రోజుల వ్యవధిలో ప్రణాళికలు రూపొందించి కొబ్బరి రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని స్పష్టత ఇచ్చారు. అనంతరం అక్కడి నుంచి రాజోలు మండలం శివకోడుకు వచ్చే ప్రాంతంలో ఎన్నో సమస్యలు గుర్తించారు. కూనవరంలో శిథిల శివాలయం అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని ప్రకటించారు. పల్లెపండుగ 2.0 ప్రారంభంతో పాటు కోనసీమలో రహదారుల అభివృద్ధికి అదనంగా రూ.100 కోట్లను కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే వాడపల్లి ఆలయానికి వెళ్లే ఏటిగట్టు రోడ్డు అభివృద్ధికి రూ.6 కోట్లు విడుదల చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఓఎన్జీసీ సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా..కోనసీమలో రైల్వేలైన్ ఏర్పాటు ఆవశ్యకతను ప్రస్తావించారు. శివకోడుసభలో 1:15 గంటల పాటు పవన్ ప్రసంగం ఆకట్టుకుంది. పవన్ ప్రసంగం సమయంలో అభిమానులు కేరింతలు, హర్షధ్వానాలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది.



కొబ్బరి రైతుల బాధ్యత నాది..

కొబ్బరి రైతులెవరూ రోడ్డెక్కకుండా కాపాడే బాధ్యత నాది అంటూ భరోసా ఇచ్చారు. కేరళ తరహా ప్రకృతి అందాలతో అలరారే కోనసీమలో బ్యాక్ వాటర్ ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. సినిమా షూటింగ్‌లకు అనువైన పరిస్థితులున్నాయి.కొబ్బరి రైతులకు కోకోనట్ బోర్డు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు.

నాటి చిరు దీపమే.. నేడు కీలకం..

2019 ఎన్నికల్లో నేను ఓడిపోయాను. రాజోలు నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిని గెలిపించి చీకట్లో ఒక చిరుదీపాన్ని వెలిగించారు. కానీ ఆ ఎమ్మెల్యే వేరే పంచకు చేరారు. ఆనాటి చిరు దీపమే ఈ రోజు కూటమి ప్రభుత్వం ఏర్పాటులో కీలకమైందని పవన్ ప్రస్తావించారు.






నిధులు..వరదలా..

రాష్ట్రంలో రూ.6,787 కోట్ల అంచనాతో పల్లెపండుగ కార్యక్రమం చేపడుతున్నాం. రూ.5,838 కోట్ల అంచనాతో 8,571 కిలోమీటర్ల రోడ్లు నిర్మిస్తున్నాం. రూ.4 కోట్లతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. పంచాయతీల పరిధిలో రూ.406 కోట్లతో 15 వేల కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. రూ.148 కోట్లతో డీపీఆర్సీ, పంచాయతీ భవనాలు నిర్మిస్తాం'. కోనసీమకు అదనంగా రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నాం. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో డ్రెయిన్లు, పంట కాల్వల ఆధునికీకరణకు రూ.4 వేల కోట్లు అవసరం.




యువతుల కేరింత.. తుళ్లింత


శివకోడు సభలో ప్రసంగిస్తున్న పవన్ చిత్రంలో ఎంపీ హరీష్, ఎమ్మెల్యేలు బొమ్మిడి నాయకర్, దేవవరప్రసాద్, అయితాబత్తుల, గిడ్డి సత్యనారాయణ


మేం వీరమహిళలం: జనసేన ఎంబ్లమ్‌తో మహిళల ఉత్సాహం



ప్లకార్డులతో కూటమి ద్వయం

శభాష్.. స్వాతి

- అమరావతిలో మాక్ అసెంబ్లీ స్పీకర్‌గా శంఖవరం ఆదర్శ పాఠశాల విద్యార్థిని 7


అమరావతిలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ సమక్షంలో సభాపతిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న విద్యార్థిని స్వాతి

అధ్యక్షా.. ఐటీ కంపెనీల మెడలు వంచే బిల్లిది!

- మాక్ అసెంబ్లీలో వాణి వినిపించిన బెండపూడి విద్యార్థి

తొండంగి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం అమరావతి శాసనసభలో జరిగిన మాక్ అసెంబ్లీలో బెండపూడి విద్యార్థి పెయ్యల సత్యవెంకట్ తన వాణి వినిపించారు. కొత్తదనం లేకుండా గౌరవనీయులైన అధ్యక్షా అంటూ ఐటీ కంపెనీల నియంత్రణ బిల్లును సమర్థిస్తూ మాట్లాడాడు. 'ఇన్నాళ్లూ టెక్నాలజీ కంపెనీల ముందు తల్లిదండ్రులు నిస్సహాయంగా ఉన్నారు. పిల్లలు ఏం చేస్తున్నారో తెలియక వారిని కంట్రోల్ చెయ్యలేక సతమతమవుతున్నారు. అధ్యక్షా ఈ బిల్లు తల్లిదండ్రులకు చట్టపరమైన ఆయుధాన్నిస్తుంది. కంపెనీల మెడలు వంచి మా పిల్లల చేత మీ వ్యాపారం కాదు.. అని చెప్పే ధైర్యం ఈ ప్రభు త్వం చేసింది.. అధ్యక్షా' అంటూ అదరగొట్టాడు. నిజమైన ప్రజాప్రతినిధులకు ఏ మాత్రం తీసి పోని రీతిలో హావభావాలతో సత్యవెంకట్ తన ప్రసంగాన్ని కొనసాగించాడు.


మాక్ అసెంబ్లీలో మాట్లాడుతున్న సత్య వెంకట్


కోనసీమ జిల్లాలో పవన్‌కల్యాణ్‌కు స్వాగతం పలుకుతున్న ఎంపీ సానా సతీష్

డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు ఎంపీ సతీష్ స్వాగతం

కాకినాడ సిటీ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు బుధవారం రాజోలులో రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు ఘన స్వాగతం పలికారు. డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికిన వారిలో డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు సహా పలువురు ప్రజాప్రతినిధులు, కాకినాడ జిల్లాకు చెందిన కూటమి నేతలు ఉన్నారు.

కలెక్టరేట్‌లో..
ఘనంగా 'సంవిధాన్ దివస్'


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ట్రైనీ కలెక్టర్ మానీషా

కాకినాడ సిటీ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భాన్ని పురస్కరించుకుని సాంఘిక సంక్షేమశాఖ, పాఠశాల విద్యాశాఖ, కలెక్టరేట్ అధికారుల ఆధ్వర్యంలో బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో సంవిధాన్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ట్రైనీ కలెక్టర్ మానీషా- సాంఘిక సంక్షేమశాఖ జేడీ శోభారాణి, జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్, డిప్యూటీ కలెక్టర్ జి.రత్నమణి, కలెక్టరేట్ ఏవో ఎస్.రామ్మోహన్‌లతో కలిసి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ మానీషా అందరితో కలిసి రాజ్యాంగ పీఠికను చదివి పవిత్ర రాజ్యాంగ స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు అతిథుల ద్వారా ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేశారు. సాంఘిక సంక్షేమశాఖ, పాఠశాల విద్యాశాఖ అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

95వేల ఎకరాల్లో వరి కోతలు పూర్తి

- జిల్లా వ్యవసాయాధికారి విజయకుమార్ వెల్లడి

సామర్లకోట, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ వరిపంట కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయని, బుధవారం సాయంత్రం నాటికి జిల్లావ్యాప్తంగా 95వేలఎకరాల్లో పంటకోతలు పూర్తవ్వగా వాటిలో 80శాతం మాసూళ్లు పూర్తయ్యాయని జిల్లా వ్యవసాయాధికారి విజయ్‌కుమార్ వెల్లడించారు. సామర్లకోట పర్యటనలో భాగంగా ఏడీబీ రోడ్డు వెంబడి రైతులు ఆరబోసిన ధాన్యం కళ్లాల వద్దకు బుధవారం ఆయన చేరుకుని రైతుల సమస్యలను తెలుసుకున్నారు.ఆరబోసిన ధాన్యానికి తేమశాతం పరిశీలించుకుని త్వరితగతిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి విక్రయించుకోవడం ద్వారా త్వరితగతిన ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తున్న నగదును సద్వినియోగం చేసుకోవాలని రైతులకు డీఏవో విజయకుమార్ సూచించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ వరిపంట 2.40 లక్షల ఎకరాల్లో సాగుచేశారన్నారు. ఇప్పటివరకూ మాసూళ్లు పూర్తి చేసుకున్న రైతుల ద్వారా బుధవారం సాయంత్రం నాటికి 60వేల మెట్రిక్ టన్నుల మేర ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు నిర్వహించిందని తెలిపారు. కాగా రానున్న రబీ సీజన్‌కు సంబంధించి తమ పంటలకు వినియోగిస్తున్న ఎరువులను రైతులు ముందుగా నిల్వలు ఉంచే ప్రక్రియలో భాగంగా 6,500 మెట్రిక్ టన్నుల మేర ఇప్పటికే సిద్ధం చేశామన్నారు. మరో 3,500 మెట్రిక్ టన్నుల మేర ఎరువులకు ఇండెంట్ పెట్టినందున త్వరలోనే జిల్లాకు వస్తాయన్నారు.

అన్నవరంలో 7
కల్యాణం.. కమనీయం

హాకీలో
పీఆర్ విద్యార్థుల ప్రతిభ
- జాతీయస్థాయి పోటీలకు ఐదుగురి ఎంపిక 7

తైక్వాండో పోటీల్లో
ఉమ్మడి జిల్లాకు
ఐదు పతకాలు 7



కేన్సర్‌పై గురి

- కేసులను గుర్తించే పనిలో సర్కారు
- ఎన్‌సీడీ 4.0 సర్వే ద్వారా వెలుగులోకి రోగులు
- జిల్లాలో 51,456 మందికి రొమ్ము, గొంతు, గర్భాశయ కేన్సర్ పరీక్షలు
- 4,119 మంది అనుమానితుల గుర్తింపు

(కాకినాడ - ఆంధ్రజ్యోతి)

కేన్సర్ కాటు వేస్తోంది. ప్రాణాలను బలితీసుకుంటోంది. మరణాల సంఖ్య పెరుగుతోంది. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి సంఖ్య కూడా అధికమవుతోంది. కొత్త కేసులు కలవరపెడుతున్నాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ప్రాథమిక స్థాయిలోనే దీన్ని గుర్తించి వ్యాధిని అంతమొందించే ప్రయత్నానికి శ్రీకారం చుట్టింది.

కేన్సర్ బాధితులను గుర్తించేందుకు గతంలో చేపట్టిన ఎన్‌సీడీ(అసాంక్రమిక వ్యాధులు) 3.0 సర్వే ఫలితాలు అంత సంతృప్తికరంగా కనిపించలేదు. దీంతో ఈ ఏడాది ఏప్రిల్ 21 నుంచి సెప్టెంబర్ పదో తేదీ వరకు వైద్యులు, సహాయకులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కేన్సర్ బాధితులను గుర్తించేందుకు 4.0 సర్వేకు శ్రీకారం చుట్టారు. 2026, ఏప్రిల్ నాటికి ఈ సర్వే పూర్తయితే వాస్తవ పరిస్థితిపై స్పష్టత రానుంది.

18ఏళ్లు నిండిన అందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సెప్టెంబర్ 17న స్వస్థ్ నారీ- సశక్త్ అభియాన్ ప్రారంభ కార్యక్రమంలో ఎన్‌సీడీ 4.0 సర్వే ప్రారంభించారు. కాకినాడ జిల్లాలో గొంతు కేన్సర్‌కు సంబంధించి 51,456మందిని పరీక్షించి, 2046మంది అనుమానితులను గుర్తించారు. వారిలో 14 మందికి గొంతు కేన్సర్ ఉన్నట్టు నిర్ధారించి, వారిని వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు రిఫర్ చేశారు. బ్రెస్ట్ కేన్సర్‌కు సంబంధించి 51,456మందిని పరీక్షించి 1115మంది అనుమానితులను గుర్తించారు. వారిలో 16మందికి వ్యాధి ఉన్నట్టుగా నిర్ధారించారు. 14మందిని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు. గర్భాశయ కేన్సర్‌కు సంబంధించి 51,456మందిని స్క్రీనింగ్ చేయగా అందులో 958మంది అనుమానితులను గుర్తించారు. వ్యాధి ఉన్న నలుగురిని కాకినాడ జీజీహెచ్‌లోని ప్రివెంటివ్ అంకాలజీ విభాగానికి రిఫర్ చేశారు. ఇవి కేవలం రెండు నెలల వ్యవధిలో వచ్చిన ఫలితాలు మాత్రమే. గొంతు, రొమ్ము, గర్భాశయ ఈ మూడు కేన్సర్ వ్యాధులకు సంబంధించి నాలుగువేల మంది వరకు ఉన్న అనుమానితులను వైద్యులు పరీక్షిస్తే మరికొంతమంది రోగులు బయటపడే అవకాశం ఉంది. జిల్లా వైద్యారోగ్యశాఖ లెక్కల ప్రకారం ఇప్పటివరకు 30మంది కేన్సర్ రోగులు వెలుగులోకి రాగా.. వైద్యుల పరీక్షల అనంతరం జిల్లాలో 200మందికి పైగా కేన్సర్ బాధితులు ఉండే అవకాశం ఉంటుందని అంటున్నారు. పీహెచ్‌సీ వైద్యుల సమ్మె ఇతర కారణాల వల్ల సర్వేలో జాప్యం నెలకొందని జిల్లా వైద్యాధికారులు చెబుతున్నారు.

కష్టంగా మారుమూల సర్వే..

ఎన్‌సీడీ 3.0 సర్వేలో కేన్సర్ పీడితుల స్క్రీనింగ్‌లో 225 ప్రశ్నలు అడిగేవారు. అయితే వాటికి ప్రజలు సరైన సమాధానం చెప్పేవారు కాదు. మారుమూల ప్రాంతాల్లో సర్వే చేయడం కష్టంగా ఉండేది. ప్రస్తుతం 4.0 సర్వేలో ప్రశ్నలను 28కి కుదించారు. క్షేత్రస్థాయిలో మరింత అవగాహన కల్పించేందుకు సీహెచ్‌ఓలు, ఏఎన్‌ఎంలు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, సెర్ప్ విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్లనూ భాగస్వాములను చేశారు. శాఖల మధ్య సమన్వయం, కచ్చితమైన సమాచార సేకరణ, అవగాహన కార్యక్రమాలు, పర్యవేక్షణ, వైద్య పరీక్షలతో బాధితులను గుర్తించి ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్లలో చేర్పించడం లాంటి లక్ష్యాలను వైద్యారోగ్య శాఖ నిర్దేశించుకుంది.

కట్టడికి చర్యలు

కేన్సర్ కేసుల గుర్తింపును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. క్యాన్సర్ కట్టడికి చర్యలు చేపడుతోంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి కేన్సర్ రోగుల సమాచారం సేకరిస్తోంది. ఎన్‌సీడీ 4.0 సర్వే ద్వారా గుర్తించిన కేసుల ఆధారంగా వాస్తవ పరిస్థితిపై స్పష్టతకు రానుంది. ఏయే జిల్లాల్లో, ఏయే మండలాలు, ఏయే గ్రామాల్లో కేసుల తీవ్రత అధికంగా ఉంది? వాటికి గల కారణాలేంటి? నివారణ చర్యలు ఎలా? వంటి అంశాలపై దృష్టి సారించింది. ఓ నివేదికను సిద్ధం చేస్తోంది. దాని ఆధారంగా కేన్సర్ భూతాన్ని అరికట్టేందుకు సిద్ధమవుతోంది.

సమస్యలన్నీ తీరుస్తా..


ఇన్ని సమస్యలా : మలికిపురం మండలం కేశనపల్లిలో ఫొటో ఎగ్జిబిషన్‌లో సమస్యలు చూసి ఆవేదన చెందుతున్న పవన్, చిత్రంలో ఎంపీ, కలెక్టర్ తదితరులు

- కోనసీమ పర్యటనలో పవన్
- రైతాంగ సమస్యలపై అధ్యయనం
- శాశ్వత పరిష్కారానికి చర్యలు
- కొబ్బరి చెట్ల పరిరక్షణ బాధ్యత అందరిదీ
- 13 గ్రామాల్లో బాధిత రైతులతో భేటీ
- సమస్యలు విన్నారు..నిధులిస్తామన్నారు..

అమలాపురం/మలికిపురం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): 'సంస్కృతీ, సంప్రదాయాల్లో భాగమైన కొబ్బరిచెట్లను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. కోనసీమ కొబ్బరి రైతాంగ సమస్యలపై సమగ్రంగా అధ్యయనం చేసి శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందిస్తాం' అని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ హామీ ఇచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గ పరిధిలోని చింతలమోరి, కేశనపల్లి గ్రెయిన్‌లో ఉప్పు నీటి సాంద్రత వల్ల వేలాది కొబ్బరి చెట్లు నిర్జీవమైన పరిస్థితులను బుధవారం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. కేశనపల్లిలోని వ్యూ పాయింట్ నుంచి రైతులకు జరిగిన నష్టాన్ని కళ్లారా చూశారు. కూటమి ప్రభుత్వం కొబ్బరి రైతులకు అండగా ఉంటుందన్నారు. 13 గ్రామాల్లో పంట నష్టపోయిన రైతులతో భేటీ అయ్యారు. రైతుల సమస్యలు విన్న తర్వాత పవన్‌కల్యాణ్ మాట్లాడారు. 'నేను గతంలో కోనసీమ ప్రాంతంలో పర్యటించినప్పుడు శంకరగుప్తం డ్రెయిన్ సమస్య ఇంత తీవ్రంగా లేదు. సమస్య నా దృష్టికి వచ్చిన తర్వాత సమగ్ర అధ్యయనం చేసి శాశ్వత పరిష్కారాలు అన్వేషించాలని భావించా. సమస్యలపై మూలాల నుంచి అవగాహన తెచ్చుకుంటే తప్ప శాశ్వత పరిష్కారం చేయలేం' అని పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు. 'ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో డ్రెయిన్లు, పంట కాల్వల ఆధునికీకరణకు రూ.4 వేల కోట్లు అవసరమని అధికారులు తెలిపారు. శంకరగుప్తం డ్రెయిన్ యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టేందుకు రూ.20.68 కోట్ల అవసరం ఉందన్నారు. 14 ఏళ్లుగా ఉన్న శంకరగుప్తం డ్రెయిన్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టిసారిస్తానన్నారు. నీటిపారుదలశాఖ నిపుణుడు డీసీ రోశయ్య రాసిన రిపోర్టుపై రెండు వారాల్లో అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించా రు. డిసెంబరు రెండో వారంలో ఈ సమస్యపై అధికారులు, రైతులతో మరోసారి సమావేశం నిర్వహిస్తాం' అని పవన్ ప్రకటించారు. 'కొబ్బరి రైతుల సమస్యలపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ వేస్తాను. 45 రోజుల్లో వారి సమస్యలపై శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు రూపొందిస్తాం. సంక్రాంతి తర్వాత యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తాను' రైతుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ 22 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఈ శంకరగుప్తం డ్రెయిన్ మధ్యలో ఎనిమిదిన్నర కిలోమీటర్లు డ్రెడ్జింగ్ చేయాలని, డ్రెయిన్‌కు ఇరువైపులా గట్లు ఎత్తు చేయాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. జలవనరులశాఖ మంత్రి, టెక్నికల్ సిబ్బంది పరిశీలించి రూ.22 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ఆర్థికశాఖకు పంపారన్నారు. మీరు కల్పించుకుంటే వెంటనే నిధులు మంజూరవుతాయని, శంకరగుప్తం డ్రెయిన్ విధ్వంసం నుంచి రైతులు ఉపశమనం పొందుతారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ హరీష్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, ఉద్యానవన కమిషనర్ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.


మీకే నేనున్నా : కొబ్బరి రైతుల సమస్యలు వింటున్న పవన్


మీ ముప్పు తీరుస్తా : ఉప్పుటేరు పరిశీలిస్తున్న పవన్ కల్యాణ్




జన హారతి : పవన్ రాకకు మహిళల ఎదురుచూపులు


అన్నొస్తాడని : పవన్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులు


సమస్యలు చెబుతాం : ముఖాముఖి సమావేశానికి రైతులు


నేనున్నా..చూసుకుంటా : సమస్యల పరిశీలనకు కాలినడకన వెళుతూ పవన్ అభివాదం

రైతాంగ సంక్షేమమే లక్ష్యం : ఎంపీ హరీష్



రైతాంగ సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఎన్నికల సమయంలో రాజోలు నియోజకవర్గానికి పవన్ కల్యాణ్ వచ్చినప్పుడు పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నాను గానీ నాకు రాజోలు నియోజకవర్గం అంటే చాలా ఇష్టమన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రాష్ట్రాభివృద్ధికి రేయింబవళ్లు కష్టపడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఎక్కడా జరగలేదు.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా పయనిస్తుంది..

పవన్ గుండెచప్పుడు..రాజోలు : ఎమ్మెల్యే దేవ



రాజోలు నియోజకవర్గానికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రావడం చాలా సంతోషదాయకం. పవన్‌కల్యాణ్ ఆశయాలను నిలబెట్టింది మొట్టమొదటిసారిగా రాజోలు నియోజకవర్గ ప్రజలు.. డిప్యూటీ సీఎం పవన్‌కు రాజోలు నియోజకవర్గం గుండెకాయ వంటిది. నియోజకవర్గంలో వరి పంట 14 ఎకరాల్లో పండేది.. అటువంటిది 6 వేల ఎకరాల్లో వరి పండడంలేదు. ప్రతీ గ్రామంలో మంచినీటి ఎద్దడి నెలకొంది. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నియోజకవర్గంలో వంద మంది డయాలసిస్ పేషెంట్లు ఉన్నారు. నియోజకవర్గానికి ఒక మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి కావాలి.

స్ఫూర్తివంతమైన 2.0 : కలెక్టర్



ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతోనే అభివృద్ధి బాట పడతాయి. పల్లెపండుగ 1.0లో సత్ఫలితాలకు కొనసాగింపుగా 2025 నవంబరు 26న ప్రారంభిస్తున్న పల్లె పండుగ 2.0కి ఇది స్ఫూర్తివంతమైన బాట వేసింది.

స్వర్ణ పంచాయతీలకు అడుగులు : సీఎస్



రెండో విడత బృహత్తర కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ నేతృత్వంలో కొత్త ప్రణాళికతో పనులు చేపట్టడానికి గ్రామాలు సిద్ధంగా ఉన్నాయి. రూ.6,787 కోట్లతో గ్రామగ్రామాన పల్లెపండుగ 2.0 అమలు జరుగుతుంది.స్వర్ణ గ్రామ పంచాయతీల ఏర్పాటుకుప్రభుత్వం అడుగులు వేస్తుంది.

సర్వనాశనమైపోయాం..



శంకరగుప్తం డ్రెయిన్ విధ్వంసం వల్ల సర్వనాశనమైపోయాం. మీరు తలచుకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మా సమస్యను పరిష్కరిస్తాయి. రూ.22 కోట్లు కేటాయిస్తున్నామంటున్నారు. అది సరిపోదు.
- యెనుముల నాగు, సర్పంచ్, కేశనపల్లి

భూగర్భ జలాలు కలుషితం..



శంకరగుప్తం డ్రెయిన్ ఉప్పునీరు ఆటుపోట్లకు భూగర్భ జలాలు కలుషితమయ్యాయి. భవనాలు బీటలు వారుతున్నాయి. కొబ్బరి పంట ఆదాయం కోల్పోయాం. మమ్మల్ని గట్టెక్కించాలి.
- అడబాల నాని, రైతు, కేశనపల్లి

చమురు సంస్థలతో ముప్పు



ఓఎన్జీసీ, గెయిల్, సీస్మిక్ సర్వేల వల్ల భూమి కుంగిపోతోంది. చమురు నిక్షేపాలను తరలించుకుపోతున్నారు. ఈ ప్రాంతాన్ని పట్టించుకోవడం లేదు. మీరే మాకు న్యాయం చేయాలి.
- డాక్టర్ నాగయ్య యాదవ్, కేశనపల్లి రైతు

డ్రెయిన్‌ను డ్రెడ్జింగ్ చేయాలి



శంకరగుప్తం డ్రెయిన్‌ను డ్రెడ్జింగ్ చేయాలి. గట్లు ఎత్తు చేస్తే ఉప్పునీరు గ్రామాలు, తోటల్లోకి రాదు. చనిపోయిన కొబ్బరిచెట్లకు పరిహారమివ్వాలి. రైతులను ఆదుకోవాలి.
-చినవెంకన్నాయుడు, మాజీ సర్పంచ్, పడమటిపాలెం


సత్యదేవా నర్సరీలో కేరళ బృందం



నర్సరీని సందర్శిస్తున్న బృందం

కడియం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కడియపులంక పుల్లా చంటియ్య - సత్యదేవా నర్సరీని బుధవారం కేరళ రాష్ట్ర రూరల్ లైవ్ లీహుడ్ మిషన్ (ఎస్ఆర్ఎల్ఎం) 40 మంది బృందం సందర్శించారు. నర్సరీ ఎండీ పుల్లా పెదసత్యనారాయణ వారికి స్వాగతించారు. మొక్కల పెంపకం, ఏప ప్రాం తంలో ఎటువంటి మొక్కలు పెంపకానికి అనువుగా ఉంటుందని తెలుసుకున్నారు. నర్సరీలో స్వదేశీ, విదేశీ మొక్కలు చూసి వారు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఎన్వీవీఎస్ మూర్తి, ఎంపీపీ వెలుగు బంటి ప్రసాద్, పుల్లా రామకృష్ణ, డీఆర్‌డీఏ అధికారులు, తదితరులు ఉన్నారు.

నూతన నటీనటులతో కల్ట్ సినిమా : దర్శకుడు


క్లాప్ కొడుతున్న నటుడు దత్తు

కార్పొరేషన్ (కాకినాడ), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): క్రికెట్ నేపథ్యంలో అస్త్ర మూవీ మేకర్స్ బ్యానర్లో నూతనంగా నిర్మిస్తున్న కల్ట్ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం కాకినాడ దేవాలయం వీధిలోని పెద్ద శివాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం హీరో, హీరోయిన్లు శ్రీమంత్, అక్షరపై దర్శకుడు హరీష్ క్లాప్ కొట్టి సినిమాను ప్రారంభించారు. ఈ సందర్భంగా దర్శకుడు హరీష్ మాట్లాడుతూ నూతన నటీనటులతో ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్టు పేర్కొన్నారు. చిత్రానికి సహనిర్మాతగా బీవీఎస్ఎస్ ప్రసాద్, కెమెరామెన్‌గా లోకేష్ వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా సహ నిర్మాత ప్రసాద్, హీరో, హీరోయిన్లు మాట్లాడుతూ యువతలో క్రికెట్ పట్ల ఉండే ఇష్టం ఆధారంగా ఆసక్తికర కథనంతో సినిమాను తెరకెక్కించడం జరుగుతోందన్నారు. ఇది అందరికీ నచ్చే విధంగా చిత్రం ఉంటుందన్నారు. కాకినాడ పరిసర ప్రాంతాల్లోని నటీనటులకు అవకాశం కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. సినీ నటుడు దత్తు, స్టీవిన్, మధు, లోవేశ్వరరావు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

నిడదవోలును స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా మారుస్తాం

- వజ్రోత్సవ వేడుకల్లో మంత్రి నారాయణ ప్రకటన
- కూటమి ప్రభుత్వంలో పురపాలక సంఘంలో రూ. 151 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు : మంత్రి దుర్గేష్



మాట్లాడుతున్న మంత్రి పొంగూరి నారాయణ

నిడదవోలు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నిడదవోలు పురపాలక సంఘ వజ్రోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని, దీన్ని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తామని, ఉత్సవాలు పూర్తయ్యే నాటికి (ఈ నెల 28వ తేదీ సాయంకాలానికి) మున్సిపాలిటీ అప్‌గ్రేడ్ జీవో కాపీని అందిస్తామని పురపాలక శాఖ మంత్రి పొంగూరి నారాయణ ప్రకటించారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని ఐ లవ్ నిడదవోలు పార్కు వద్ద నిడదవోలు వజ్రోత్సవ చిహ్నాన్ని మంత్రి దుర్గేష్‌తో కలసి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన వజ్రోత్సవ వేడుకల వేదికపై ఆయన మాట్లాడుతూ నిడదవోలు పట్టణానికి పూర్వవైభవం తీసుకురావడానికి కలసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి కందుల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే 400 కోట్ల రూపాయిలతో నిడదవోలు నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చామన్నారు. ఒక్క నిడదవోలు పట్టణంలోనే రూజ 151 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, త్వరలో నిడదవోలును అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పరుస్తామన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ఆలోచనలకు అనుగుణంగా పట్టణాన్ని అభివృద్ధి పరచడంలో తాను ప్రజా సేవకుడిగా పనిచేస్తున్నానన్నారు. త్వరలోనే నిడదవోలు ప్రజలకు గోదావరి జలాలను అందించడంతో పాటు మినీ స్టేడియం ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకుంటున్నానన్నారు. అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్‌లో అంతర్భాగంగా రూ. మూడు కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు. పట్టణాభివృద్ధికి మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ కృష్ణవేణి, కౌన్సిలర్లు కష్టపడి పనిచేస్తున్నారని మంత్రి ప్రశంసించారు. సభా వేదికపై సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లిఖార్జునరావు రచించిన నిడదవోలు చరిత్ర పుస్తకాన్ని మంత్రులు నారాయణ, దుర్గేష్, తదితరులు ఆవిష్కరించారు. అనంతరం పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఆర్డీవో రాణీసుస్మిత, మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణవేణి పాల్గొన్నారు.

ఎంతో సంతృప్తినిచ్చింది

- రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్

నిడదవోలు పురపాలక సంఘ వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతృప్తినిచ్చిందని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఐ లవ్ నిడదవోలు పార్కు వద్ద ఉన్న వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలకు మంత్రి జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ తోట కృష్ణవేణి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి రూ.25లక్షలతో స్వర్ణ వేలాయుధం

- సంకల్పించిన భక్తుడు కంబాల శ్రీనివాసరావు
- తొలుత రూ.13 లక్షలతో 100 గ్రాముల బంగారం కొనుగోలు


స్వామివారికి బంగారాన్ని సమర్పిస్తున్న కంబాల శ్రీనివాసరావు దంపతులు

కోరుకొండ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ ప్రధాన రహదారిలోని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి రూ.25 లక్షలతో స్వర్ణ వేలాయుధం చేయించడానికి భక్తుడు, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు సంకల్పించారు. గురువారం కోరుకొండలో ప్రారంభమైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవలే సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి ఆలయ నూతన పునఃప్రతిష్ఠ జరిగిందన్నారు. అప్పుడు ఆలయాన్ని సందర్శించినప్పుడు స్వామివారి చేతిలో ఉండే ఆయుధమైన వేలాయుధం రూ.25 లక్షల వ్యయంతో చేయిస్తానని ప్రకటించానన్నారు. అప్పటి మాజీ సర్పంచ్ కటకం చలంకి లక్ష రూపాయలు విరాళం అందజేశానని, ఆయన వాటితో తులం బంగారం కొనుగోలు చేశారన్నారు. కాగా, మంగళవారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి రాజమహేం ద్రవరం బీమ జ్యువెలర్స్‌లో రూ.13 లక్షలతో 24 క్యారెట్ల 100 గ్రాములు బంగారాన్ని కొనుగోలు చేశారన్నారు. ఈ బంగారాన్ని షష్టి సందర్భంగా స్వామివారి సన్నిధిలో పెట్టామన్నారు. అలాగే డిసెంబర్ నెలలో మరో 14 తులాల బంగారాన్ని కొనుగోలు చేసి మొత్తం 25 తులాల బంగారంతో వేలాయుధం తయారు చేయించి, కోరుకొండ మండలంలో ప్రతి గ్రామానికి ప్రజల దర్శనార్థం ఊరేగించి, స్వామివారిని అలంకరిస్తామన్నారు. అలాగే కాప వీరబాబు అనే వ్యక్తి గత రెండేళ్ల క్రితం రథం కిందపడి కాలు నలిగిపోయి కాలును తొలగించారు. కంబాల శ్రీని వాసరావు వద్దకు వచ్చి సహాయం చేయాలని కోరగా స్పందించిన ఆయన జైపూర్ నుంచి లక్ష రూపాయలు వ్యయంతో కృత్రిమ కాలును తెప్పిస్తున్నట్టు తెలిపారు. ఆలయ బ్రాహ్మణులు ఉండటానికి వసతి గృహాన్ని నిర్మించాలని కమిటీ సభ్యులు కోరగా, నిర్మాణానికి సహాయం అందిస్తానని ప్రకటించారు. అనంతరం రామసేన కార్యాలయం వద్ద భక్తులకు పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

కఠినమైన అభ్యాసం అవసరం

- ఆంధ్రా విశ్వవిద్యాలయం సీఎస్‌సీఇ విశ్రాంత ఆచార్యులు పీఎస్ అవధాని


సెమినార్‌లో ప్రసంగిస్తున్న విశ్రాంత ఆచార్యులు అవధాని

దివాన్‌చెరువు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ పరిశ్రమ ప్రమాణాలను అందుకోవడానికి కఠినమైన అభ్యాసం అవసరమని ఆంధ్రా విశ్వవిద్యాలయం సీఎస్‌సీఇ విశ్రాంత ఆచార్యులు పీఎస్ అవధాని అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల, సైన్స్ అండ్ హ్యూమనిటీస్ విభాగం ఆధ్వర్యంలో ప్రోగ్రామింగ్ స్కిల్స్ అనే అంశంపై ఒకరోజు సెమినార్‌ను బుధవారం నిర్వహించారు. ఈసమావేశంలో కీలక ఉపన్యాసకులుగా అవధాని పాల్గొని ప్రసంగించారు. అనంతరం వీసీ ఆచార్య ప్రసన్నశ్రీని కలసి విశ్వవిద్యాలయానికి సంబంధించిన పలు అంశాలను చర్చించారు. ఈసందర్భంగా అవధానిని వీసీ ప్రసన్నశ్రీ సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వరరావు, డీన్ పి. సురేష్‌వర్మ, తదితరులు పాల్గొన్నారు.

అండర్ - 19 కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


ఎస్‌కేఆర్ మహిళా కళాశాల విద్యార్థినులు

రాజమహేంద్రవరం కల్చరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక స్వతంత్ర హాస్పిటల్ దగ్గరలో గల అంబేడ్కర్ ఈ భవన్‌లో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ -19 కరాటే ఉమెన్ స్టేట్ సెలెక్షన్స్‌లో శ్రీ కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాల విద్యార్థినులు కేటగిరీ 52 విభాగంలో వేముల వంశిక లక్ష్మి (ఇంటర్ సిఇసి రెండో సంవత్సరం),గోల్డ్ మెడల్ కేటగిరీ 68వ విభాగంలో పాయం కీర్తన (ఇంటర్ బైపీసీ మొదటి సంవత్సరం), అలాగే సిల్వర్ మెడల్ సాధించారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ పి.రాఘవకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే నెల డిసెంబరు 12వ తేదీ నుంచి 16 వరకు మధ్యప్రదేశ్‌లో జరగబోయే కరాటే నేషనల్స్‌లో వేముల వంశిక లక్ష్మికళాశాల తరఫున పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్లు వైసుధారాణి, నాగు, కరాటే కోచ్ అరుణ్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్‌లో అచ్చంపేట క్రీడాకారుడు ప్రతిభ



డబుల్స్ చాంపియన్ షిప్‌లో పతకం పొందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు హరికృష్ణ

సామర్లకోట, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): యానెక్స్‌సన్‌రైజ్ 48వ జూనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్-2025 పోటీలు అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని ఇటానగర్‌లో ఈ నెల 20వ తేదీ నుంచి 25వ తేదీ రాత్రి వరకు జరిగాయి. ఇందులో కాకినాడ జిల్లా సామర్లకోట మండలం అచ్చంపేట గ్రామానికి చెందిన వీరంరెడ్డి హరికృష్ణ, చిత్తూరు జిల్లాకు చెందిన తిప్పన చరణ్‌రామ్ అండర్-19 కేటగిరీ డబుల్స్ విభాగంలో కాంస్యపతకాన్ని కైవసం చేసుకున్నారు. బుధవారం రాత్రి ఇటానగర్ నుంచి రైలులో సామర్లకోట చేరుకున్న అచ్చంపేట క్రీడాకారుడు హరికృష్ణకు అదే గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు జిల్లా క్రీడాకారులు ఘనంగా స్వాగతం పలికి అభినందించారు. హరికృష్ణ హైదరాబాద్‌లోని ఒక జాతీయ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. వీరిని పలువురు అభినందించారు.

సుబ్రహ్మణ్యేశ్వరా.. శరణు.. శరణు

అంగరంగ వైభవంగా శ్రీకుమార సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి వేడుకలు

భక్తులతో పోటెత్తిన బిక్కవోలు

బిక్కవోలు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): తెలుగురాష్ట్రాల్లో పేరొందిన తూర్పుగోదావరి జిల్లాలోని బిక్కవోలు శ్రీకుమార సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున 1.10 గంటలకు స్వామివారి తీర్థపు బిందె సేవతో ఉత్సవకమిటీ అధ్యక్షుడు పల్లి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శనాలు కల్పించారు. తెల్లవారుజామునుంచే భక్తులు ఆలయం 3వైపులా బారులు తీరారు. సంతానార్థులైన స్త్రీలు స్వామి పుట్టపై ఉంచిన నాగుల చీరను ధరించి ఆలయం వెనుక శయనించారు. ఉదయం 7.20 గంటలకు స్వామివారిని మయూర వాహనంపై ఉంచి గ్రామోత్సవం జరిపారు. 10 గంటల నుంచి 4 గంటల వరకూ షష్ఠి కళావేదికపై కేరళ చండీ వాయిద్యాలు, ఉమ్మలాడ, భీమవరం, దువ్వ, బిక్కవోలు వారిచే నిర్వహించిన బ్యాండు కచేరీలు భక్తులను ఆకట్టుకున్నాయి. సాయంత్రం 5 గంటల వరకూ కాల్చిన బాణసంచా కనువిందు చేసింది. లక్షకు పైగా భక్తులు స్వామిని దర్శించుకున్నారని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు.

దర్శించిన ప్రముఖులు..

స్వామివారిని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి, దేవదాయశాఖ ఆర్‌జేసీ వి.త్రినాధరావు, డిప్యూటీ కమిషనర్ డి.రమేష్‌బాబు, డీఈవో ఈవి సుబ్బారావు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ బిఎం మురళీకృష్ణ, డీఎస్పీ బి.విద్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ లావణ్య దర్శించుకున్నారు. 300 మందితో బందోబస్తు ఏర్పాట్లు చేశామని అనపర్తి సీఐ సుమంత్, బిక్కవోలు ఎస్ఐ రవిచంద్రకుమార్ తెలిపారు.



ప్రత్యేక అలంకరణలో బిక్కవోలు శ్రీకుమార సుబ్రహ్మణ్యస్వామి



కనువిందు చేసిన బాణసంచా..

షష్ఠి ఉత్సవాల్లో భాగంగా గ్రామానికి చెందిన గోలింగేశ్వరాఫైర్ వర్క్స్, హాస్సేనియా కనకదుర్గా ఫైర్ వర్క్స్ గంటసేపు కాల్చిన బాణసంచా భక్తులను కనువిందు చేసింది. బ్యాటరీ బాక్సులు, ఔట్ల చెట్లు, రాకెట్‌లు, కలర్ జువ్వలు కాల్చారు.



శక్తి వేషాలు, నెమలి నృత్యాలు, కేరళ వాయిద్యాలు





ఆలయంలో భక్తులు



ఉపవాస దీక్షతో నిద్ర

గొల్లప్రోలు రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో స్వయంభూ వల్లీ దేవసేనాసమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రా భిషేకాలు జరిగాయి. మల్లవరంలోని స్వయంభూ సుబ్రహ్మణ్యేశ్వర క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. సంతాన ప్రాప్తి కోసం వివిధ ప్రాంతాల నుంచి మహిళలు మంగళవారం సాయంత్రానికే చేరుకుని ఉపవాస దీక్ష చేశారు. ఉగ్రషష్ఠి మండపంలో నిద్రించారు.



మల్లవరంలో ఉపవాస దీక్షతో నిద్రించిన మహిళలు



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కల్యాణం... కమనీయం

అన్నవరంలో సుబ్రహ్మణ్యేశ్వరుడి వార్షిక దివ్యకల్యాణం

దర్శించి తరించిన భక్తజనం

అన్నవరం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా అన్నవరంలో వల్లీదేవసేన సమేతుడిగా పూజలందుకుంటున్న సుబ్రహ్మణ్యేశ్వరుడి వార్షిక దివ్యకల్యాణం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి,అమ్మవార్లను బాజాభజంత్రీలు, మంగళవాయిద్యాలు, పండితుల మంత్రోచ్చరణల నడుమ ఆలయం నుంచి వార్షిక కల్యాణం జరిగే హైస్కూల్ ప్రాంగణం వద్దకు తోడ్కొనివచ్చి సర్వాంగ సుందరంగా వివిధ పుష్పమాలికలతో తీర్చిదిద్దిన ప్రత్యేకవేదికపై ఆసీనులు గావించారు. అర్చకస్వాములు గణపతిపూజ, పుణ్యాహవచనం, కన్యావరుణలు జరిపి అమ్మవారితో మంగళగౌరీపూజ నిర్వహించారు. అనంతరం వేదపండితులు ప్రవరను పఠించి సుబ్రహ్మణ్యేశ్వరుడికి ద్విజత్వాన్ని ప్రసాదించే యజ్ఞోపవీతాన్ని అలంకరింపచేశారు. పాదప్రక్షాళన గావించి మధుపర్కప్రాశన చేశారు. చతుర్వేదపండితులు దేశకాలమాన పరిస్థితులు వివరించే ప్రవరను పఠించారు. సుముహూర్త వేళ అమ్మవారి మెడలో స్వామి మూడుముళ్ల వేశారు. అనంతరం ఒకరి శిరస్సుపై మరొకరు ముత్యాల తలంబ్రాలు పోసుకుంటూ వేడుక నిర్వహించారు. పట్టుపీతంబరాలు, విశేష అభరణాలతో నుదుటతిలకం, బుగ్గనచుక్కతో స్వామిఅమ్మవార్లు దివ్య తేజస్సుతో భక్తులకు దర్శనమిచ్చారు. కల్యాణతతును చామర్తి కన్నబాబు, పాలంకి చినపట్టాభి తదితరులు నిర్వహించారు. షష్ఠి పర్వదినం పురస్కరించుకుని స్వామి,అమ్మవార్లను భక్తులు దర్శించి తరించారు.



ఆలయానికి విద్యుత్ అలంకరణ



కల్యాణం తిలకిస్తున్న భక్తులు

శభాష్.. స్వాతి

మాక్ అసెంబ్లీ స్పీకర్‌గా ఆదర్శ పాఠశాల విద్యార్థిని

శాసనసభను విజయవంతంగా నిర్వహించిన నెల్లిపూడి బాలిక

శంఖవరం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో శంఖవరం విద్యార్థిని అదరగొట్టింది. స్పీకర్‌గా శభాష్ అనిపించుకుంది. శాసనసభను విజయవంతంగా నిర్వహించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రుల సమక్షంలో సభను ఆమె నిర్వహిస్తుంటే ఇక్కడి ప్రజలు ఆన్‌లైన్‌లో వీక్షించి అబ్బురపడ్డారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం అమరావతిలో మంత్రి నారా లోకేశ్ ఆధ్వ ర్యంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మాక్ అసెంబ్లీకి కాకినాడ జిల్లా శంఖవరం ఆదర్శ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న నెల్లిపూడి గ్రామానికి చెందిన సైపిరెడ్డి స్వాతి ఎంపికైంది. పిరికి లేకుండా, చొరవగా అవగాహనతో మాట్లాడే లక్షణాలు ఉండడంతో ఆమెను ఈ అవకాశం వరించింది. సభాపతిగా ఎంపికవ్వడం చాలా ఆనందంగా ఉందని. జీవితంలో మర్చిపోలేని అవకాశమిచ్చిన ప్రభుత్వానికి, మంత్రి లోకేశ్‌కి కృతజ్ఞతలు తెలిపింది స్వాతి. ఆమెకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ఎంఈవో ఎస్వీ రమణ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.





స్పీకర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్న స్వాతి

సామర్లకోట వీబీఆర్ఐ పూర్వవైభవానికి సన్నాహాలు

రాష్ట్ర వెటర్నరీ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ రజనీకుమారి

సామర్లకోట, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లకు పలు వ్యాధినిరోధక వ్యాక్సిలన్లు ఉత్పత్తి చేసే సామర్లకోట వెటర్నరీ బయోలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌కు (వీబీఆర్ఐ) పూర్వవైభవం తెచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని రాష్ట్ర వెటర్నరీ అడిషనల్ డైరెక్టర్(హెల్త్) డాక్టర్ రజనీకుమారి తెలిపారు. బుధవారం కాకినాడ జిల్లా సామర్లకోటలో వీబీఆర్ఐ వ్యాక్సీన్‌ల ఉత్పత్తి కేంద్రాన్ని ఆమె సందర్శించారు. పలు వ్యాక్సిన్ ఉత్పత్తి ల్యాబ్‌లు, భవనాలు, ల్యాబ్ పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వీబీఆర్ఐ జేడీ డాక్టర్ షనీలాకుమారి, అసిస్టెంట్ డైరక్టర్లు డాక్టర్ సూర్యకుమారి, డాక్టర్ శ్రీనివాసుతో సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 25 నుంచి మేకలలో మశూచి వ్యాధి నివారణకు వ్యాక్సీన్లను అందించే కార్యక్రమం ప్రారంభించామన్నారు. డిసెంబరు 15 వరకూ నిర్వహిస్తున్నందున ఆయా ప్రభుత్వ పశువైద్యశాలల ద్వారా వ్యాక్సినేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం సామర్లకోట ఏరియా పశువైద్యశాలలో ఏడీ డాక్టర్ ఈ ప్రమీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొని పలు పథకాలను పశుపెంపకందారులకు వివరించారు. రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని రజనీకుమారి వీబీఆర్ఐ డాక్టర్లతో కలిసి నిర్వహించి అంబేడ్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.



సామర్లకోటలో సమీక్షిస్తున్న రజనీకుమారి

పోక్సో కేసులో నిందితుడికి పదేళ్ల జైలు

అంబాజీపేట, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మానసిక దివ్యాంగురాలిపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష, రూ.5వేలు జరిమానా విధిస్తూ జిల్లా కోర్టు జడ్జి వై.బైన్నయ్యనాయుడు తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే... డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలంలో 25 ఏళ్ల మానిసిక దివ్యాంగురాలు రాత్రి సమయంలో స్థానికంగా ఉన్న కట్టా బ్రహ్మేశ్వర రావు ఇంటికి వెళ్లి ఆహార పదార్థాలు తీసుకుని తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో జనసంచారం లేని ప్రదేశంలో 55 ఏళ్ల కట్టా పాటియ్య బాధితురాలిని దారిలో అడ్డగించి ఎత్తుకుని కొబ్బరితోటల్లోకి బలవంతంగా లాక్కుని వెళ్లిపోయాడు. బలవంతంగా ఆమెను అనుభవించిన్నట్లు ఈ విషయాన్ని చెబితే చంపేస్తానని బెదిరించినట్లు బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2024లో ఎస్ఐ కె.చిరంజీవి కేసు నమోదు చేయగా అప్పటి సీఐ డి.ప్రశాంత్‌కుమార్ దర్యాప్తు నిర్వహించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. అనంతరం పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు ఆధ్వర్యంలో సమగ్ర దర్యాప్తు చేపట్టిన కోర్టులో ఛార్జీషీట్‌ను దాఖలు చేశారు. ఇటీవల జరిగిన ట్రైల్ నందు 8వ అదనపుజిల్లా కోర్టు పీపీ డి.రాధాకృష్ణరాజు ప్రాసిక్యూషన్ తరుపున బలమైన వాదన వినిపించగా జిల్లా జడ్జి బైన్నయ్యనాయుడు మానసిక దివ్యాంగు రాలిపై అత్యాచారం చేసిన నిందితుడికి 10సంవత్సరాలు జైలు శిక్ష, రూ.5వేలు జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించారు. బాధితురాలికి పరిహారాన్ని నిర్ణయించి చెల్లించాల్సిందిగా రాజమహేంద్రవరం జిల్లా న్యాయసేవల ఆథారిటీకి సిఫార్స్ చేశారు.

తైక్వాండో పోటీలలో ఉమ్మడి జిల్లాకు ఐదు పతకాలు



జాతీయస్థాయిలో మెడల్స్ సాధించిన క్రీడాకారులు

కార్పొరేషన్(కాకినాడ), నవంబరు 26(ఆంధ్రజ్యోతి):ఈనెల 23నుంచి 25వ తేదీల్లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బరేలీలో జరిగిన 41వ సీనియర్ జాతీయస్థాయి తైక్వాండో పోటీలలో ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లాకు చెందిన క్రీడాకారులు ఐదు పతకాలు (4 బ్రాంజ్, 1సిల్వర్) సాధించారని ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి బి.అర్జున రావు తెలిపారు. పి.హరికిరణ్ సిల్వర్ మెడల్ సాధించగా, వై.గంగాభవాని, జి.వంశీ, ఎల్.వెంకన్నదొర, ఎం.హర్షవర్ధన్‌లు బ్రాంజ్ మెడల్స్ సాధించారన్నారు. ఈ టోర్నమెంట్‌కి పి.భార్గవి కోచ్‌గాను, ఆర్.మణికంఠ మేనేజర్‌గాను వ్యవహరించారు. సీనియర్ ఏపీ టీం జాతీయస్థాయిలో రెండో స్థానా న్ని పొందారు. జాతీయ స్థాయిలో మెడల్స్ సా ధించిన వారిని డీఎస్‌డీవో సతీష్ కుమార్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వీరభద్రారెడ్డి, తైక్వాండో జిల్లా అధ్యక్షులు జి.ఎలీషాబాబు, ఏ మధుసూదన్‌రావు, కోచ్‌లు వీఎస్ సత్యనారాయణ, ఎన్ తులసి, కేవీ సత్యనారాయణ, ఎంపీ త్రిమూర్తులు, ఎస్.రత్న, తదితరులు అభినందించారు.

కల్యాణ మండపంలో అగ్నిప్రమాదం

● ఏసీ నుంచి మంటలు ● కమ్మేసిన భారీగా పొగ



మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది, కాలిపోయిన ఏసీ

తుని రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):తుని పట్టణంలో బెల్లపువీధి ఆర్యవైశ్య కల్యాణ మండలంలో స్వల్ప అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పెళ్లి బృందం పెళ్లి వేడుకలో నిమగ్నమవ్వగా ఒక్కసారిగా మండపంలో నల్లటి పొగ కమ్మేసింది. ఏం జరిగిందో తెలియని ఆందోళనకర వాతావరణంలో పెళ్లి వారంతా అక్కడి నుంచి పరుగులు తీశారు. కొద్దిసేపటికి చూడగా వసతి గదుల ఫ్లోర్‌లో షార్ట్‌సర్క్యూట్‌తో ఏసీ కాలిపోతున్నట్లు గమనించిన కల్యాణ మండల ని ర్వాహకులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రా ణనష్టం జరగకపోవడంతో నిర్వాహకులతో పాటు, పెళ్లిబృందం ఊపిరి పీల్చుకున్నారు.

ఆర్టీసీ ఖాళీ స్థలాలపై బిడ్డర్‌లకు నేడు అవగాహన సదస్సు

రాజమహేంద్రవరంఅర్బన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ బస్‌స్టేషన్ల పరిధిలోని 13 ఖాళీ స్థలాలను లీజుకు ఇచ్చేందుకు ఈనెల 27వ తేదీన రాజమహేంద్రవరంలోని ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఆవరణలోని రీజనల్ ట్రైనింగ్ కళాశాలలో ఔత్సాహిక బిడ్డర్‌లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్టు జిల్లా ప్రజారవాణా అధికారి వైఎస్ఎన్ మూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనపర్తి, కొవ్వూరు, రాజమహేంద్రవరం, కాకినాడ, పెద్దాపురం, తుని, మండపేట ప్రాంతాల్లో ఈ ఖాళీ స్థలాలు ఉన్నాయని, 15 ఏళ్లపాటు లీజుకు ఇవ్వడం కోసం సదస్సు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

నేటి నుంచి కంటి పొర శస్త్రచికిత్స శిబిరం

సామర్లకోట, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయం ఆవరణలో శంకర నేత్రాలయ(చెన్నై) వైద్యశాల, ఎర్నేని కుటుంబం, నటరాజనాట్య మండలి(అమెరికా) సంయుక్త నిర్వహణలో గురువారం ఉచిత కంటిపొర శస్త్రచికత్స శిబిరం ప్రారంభించనున్నట్లు ఆలయ ధర్మకర్తమండలి చైర్మన్ కంటే జగదీస్‌మోహన్, ఆలయ కార్యనిర్వహణాధికారి బళ్ళ నీలకంఠంలు చెప్పారు. వారం రోజులపాటు నిర్వహించనున్న వైద్యశిబిరంలో చెన్నై శంకర నేత్రాలయం నుంచి ఒక ప్రత్యేక వాహనం రానుందని సుమారు 25 మంది కంటి వైద్యనిపుణులు పాల్గొంటారన్నారు.

హాకీలో పీఆర్ విద్యార్థుల ప్రతిభ

● జాతీయస్థాయి పోటీలకు ముగ్గురు బాలికలు, ఇద్దరు బాలురు ఎంపిక

● అభినందించిన డీఐఈవో శారద, ప్రిన్సిపాల్ రాంబాబు



హాకీలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినందిస్తున్న డీఐఈవో శారద, ప్రిన్సిపాల్ జ్యోతుల రాంబాబు

కాకినాడరూరల్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రెండు రోజులపాటూ డీఎస్ఏలో జరిగిన అండర్-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి బాల,బాలికల హాకీ టోర్నమెంట్‌లో కాకినాడ పీఆర్ ప్రభుత్వ జూనియర్ కళా శాల విద్యార్థులు ప్రతిభ కనబరచి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతుల రాంబాబు తెలిపారు. ఈపోటీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాలికల హాకీ జట్టు ప్రథమ స్థానాన్ని సాధించగా ఆజ ట్టులో తమ కళాశాల బాలికలు ఆరుగురు ఉండగా వారిలో సాయిధన రాజేశ్వరి, యోగామృత, అంబికా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. అదే విధంగా బాలుర జట్టు ద్వితీయస్థానాన్ని సాధించగా వారిలో కార్తికే ఉదయ్‌రాజు, విజయ్ ధనుష్‌లు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా ప్రతిభ కనబరచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారిణి ఐ.శారద, ప్రిన్సిపాల్ రాంబాబు, అధ్యాపకులు అభినందించారు.

భావనారాయణస్వామి భూములపై ఉమ్మడి సర్వే ప్రారంభం

సర్పవరంజంక్షన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోనే పురాతన పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి గాంచిన కాకినాడజిల్లా కాకినాడరూరల్ సర్పవరంలో శ్రీరాజ్యలక్ష్మి సమేత శ్రీభావనారాయణ స్వామి ఆలయానికి చెందిన భూముల సంరక్షణ కోసం దేవదాయ,ధర్మాదాయ, రెవెన్యూ శ్రీకారం చుట్టారు. బుధవారం సర్పవరంలో భావనారాయణస్వామికి చెందిన పలు ఆర్ఎస్ నెంబర్ 6/3లో 2.57 ఎకరాల భూమి, సర్వే నెంబర్ 6/4లో 3.93 ఎకరాల భూమిలో దేవదాయ,ధర్మాదాయశాఖ జిల్లా అధికారి కె.నాగేశ్వరరావు, ఈవో రేపాక శ్రీని వాసరావు, రెవెన్యూ సర్వేయర్ ఎం.సతీష్‌ల ఆధ్వర్యంలో ఉమ్మడి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవస్థానం భూముల సంరక్షణ కోసం జాయింట్ సర్వే చేపట్టామన్నారు. దేవస్థానం భూములు ఆక్రమణదారుల పరం కాకుండా ఉండేందుకు వీలుగా సర్వే చేపట్టామన్నారు. ఎక్కడైనా అన్యాక్రాంతమైన భూములు ఉంటే వాటిని గుర్తించి, సర్వే చేపట్టి భూములను తిరిగి స్వాధీనానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. భావనారాయణస్వామికి చెందిన భూములపై సమగ్ర సర్వే నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ గుమస్తా బోనం కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



సర్పవరంలో సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న దేవదాయశాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు

నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయండి

రాజమహేంద్రవరంలో కేంద్ర కార్మిక సంఘాల నిరసన ర్యాలీ

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 26 (ఆంధ్ర జ్యోతి): కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసే వరకూ పోరాటం ఆగదని కేంద్ర కార్మిక సంఘాల నాయకులు పలువురు పేర్కొన్నారు. బుధవారం రాజమహేంద్రవరంలో కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త పిలుపులో భాగంగా శ్యామలాసెంటర్ నుంచి కోటిపల్లి బస్టాండు మీదుగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తాటిపాక మధు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు టి.అరుణ్ మాట్లాడుతూ ఏ రంగంలో పని చేసే కార్మికునికైనా ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26,000లు చెల్లించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పనిగంటల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కె.రాంబాబు, రాష్ట్ర కోశాధికారి బీవీవీ కొండలరావు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి గంగాధరరావు తదితరులు మాట్లాడారు. ఈఆఈ ఈ కార్యక్రమంలో ఆయా కార్మిక సంఘాల నాయకులు బి.పవన్, కొండలరావు, పి.లావణ్య, సప్పా రమణ, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని కోరుతూ నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

లారీ ఢీకొని వ్యాన్ బోల్తా

● తప్పిన ప్రమాదం

గండేపల్లి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గండేపల్లి మండలంలో రాజమహేంద్రవరం వైపు నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న వ్యాన్ గండేపల్లి వచ్చేసరికి వెనుక వస్తున్న లారీ ఢీకొంది. వ్యాన్ బోల్తా పడింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కా కపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. త్రుటిలో పెనుప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.



జాతీయరహదారిపై బోల్తాకొట్టిన వ్యాన్

బాలాత్రిపుర సుందరి ఆలయంలో వేడుకలు

కాకినాడ సిటీ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ సూర్యారావుపేటలో శ్రీ బాలాత్రిపుర సుందరి ఆలయంలో బుధవారం శ్రీ సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి వేడుకలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కల్యాణం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధి నారాయణరావు, ఈవో వుండవల్లి వీర్రాజుచౌదరి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

షష్ఠి మహోత్సవం.. పోటెత్తిన భక్తజనం

● కిక్కిరిసిన ఆలయాలు

● ప్రత్యేక పూజలు, అభిషేకాలు

కరప, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలవ్యాప్తంగా బుధవారం జరిగిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి మహోత్సవానికి భక్తజనం పోటెత్తారు. జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన గొర్రిపూడి వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుడి ఆలయానికి వేలాది మంది భక్తజనం తరలివచ్చి స్వామివారికి విశేష పూజలు చేశారు. కరప వల్లీదేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో వంశపారంపర్య ధర్మకర్త చాగంటి వెంకట్రావు ఆధ్వర్యంలో వంశపారంపర్య అర్చకులు విలపర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి, సత్యకృష్ణలు ప్రత్యేక పూజలుచేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అలాగే కరప-పెనుగుదురు ప్రధానరహదారిని చేర్చి ఉన్న 51అడుగుల సుబ్రహ్మణ్యేశ్వరస్వామి భారీ విగ్రహానికి ధర్మకర్త చిక్కాల దొరబాబు, సుబ్బారావుల నేతృత్వంలో షష్ఠి వేడుకలు ఘనంగా జరిగాయి. వేళంగిలో వంశపారంపర్య ధర్మకర్త మెర్ల వీరయ్యచౌదరి ఆధ్వర్యంలో షష్ఠి వేడుకలు జరిగాయి. ఆయా గ్రామాల్లో వేడుకలకు రాష్ట్రమంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ సానా సతీష్‌బాబు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, ఎమ్మెల్యే తనయుడు పంతం సందీప్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్తిబాబు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, తదితరులు హాజరై స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలుచేశారు.

పిఠాపురం/ పిఠాపురం రూరల్ (ఆంధ్రజ్యోతి): పిఠాపురం పాదగయలో సుబ్ర హ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వామి, రాజరాజేశ్వరీదేవి, పుర్హుతికా అమ్మవార్లను భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. కూచివారి వీధిలో వేంచేసి ఉన్న వల్లీదేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో రాత్రి కల్యాణం, గ్రామోత్సవం ఘనంగా జరిగింది. చిత్రాడ, విరవాడ, మాధవపురం తదితర గ్రామాల్లో సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

గొల్లప్రోలు రూరల్ (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు మండలం తాటిపర్తి, ఆలవెల్లి మల్లవరం గ్రామాల్లో స్వయంభూ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిల కల్యాణం బుధవారం రాత్రి కనులపండువగా జరిగింది. అధికసంఖ్యలో దంపతులు పాల్గొన్నారు. తాటిపర్తిలో స్వామి,అమ్మవార్ల ఉత్సవమూర్తులను వేదపండితులు, గొల్లప్రోలు ఎస్‌ఐ రామకృష్ణ, కమిటీ ప్రతినిధులు ప్రదర్శనగా కల్యాణవేదిక వద్దకు తీసుకువచ్చారు.

కార్పొరేషన్ (కాకినాడ) (ఆంధ్రజ్యోతి): నగరంలో సుబ్రహ్మణ్యం షష్ఠి వేడుకలు భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలన్నీ భక్తజనంతో కిటకిటలాడాయి. రామారావుపేట శివాలయంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక అర్చనలు జరిగాయి. దేవాలయం వీధి పెద్ద శివాలయంలోని పురాతన వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, బాల సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చి పూజలు చేశారు.

కాకినాడ రూరల్ (ఆంధ్రజ్యోతి): ఇంద్రపాలెంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని భక్తులు తెల్లవారుజామునుంచే దర్శించుకున్నారు. స్వామిని రాజ్యసభ ఎంపీ సానా సతీష్‌బాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, పలువురు ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గొల్లప్రోలు (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు కొత్తపేటలో వల్లీదేవసేన సమేత సంతాన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం శూలాల సంబరం జరిగింది. దుర్గాడ శివాలయంలో కుమార సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ఏకాదశ సర్పసూక్త అభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు హారతులు ఇచ్చారు.

పెద్దాపురం (ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలోని అమరగిరి, మండల పరిధిలోని కట్టమూరు, జి.రాగంపేట చదలాడ గ్రామాల్లో వేడుకలను నిర్వహించారు. సుబ్రహ్మణ్యం స్వామికి క్షీరాభిషేకం చేసి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

సామర్లకోట (ఆంధ్రజ్యోతి): సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయంలో వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర ఉపాలయం వద్ద విశేష పూజలు నిర్వహించారు. ఈవో బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో ధర్మకర్తలమండలి చైర్మన్ కంటే జగదీష్‌మోహన్ సభ్యుల పర్యవేక్షణలో పూజలు జరిగాయి.

కొత్తపల్లి (ఆంధ్రజ్యోతి): కొమరగిరిలో శ్రీవిశ్వేశ్వరస్వామి సంపూర్ణ రజిత కవచధారణ విశేష పుష్పాలంకరణలో దర్శనమిచ్చారు. కొత్తపల్లి శ్రీబాలాత్రిపుర సుందరీ సమేత రాజశేఖర స్వామి ఆలయంలో స్వామికి భక్తులు విశేష పూజలు చేశారు.


కరపలో 51 అడుగుల సుబ్రహ్మణ్యేశ్వరుడిని దర్శించుకుంటున్న మంత్రి సుభాష్


గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం


పిఠాపురంలో దశ సహస్ర దీపాలంకరణలో భాగంగా దీపాలు వెలిగిస్తున్న భక్తులు



కొత్తపల్లి మండలం కొమరగి గ్రామంలో సుబ్రహ్మణ్య స్వామి


కాకినాడ రూరల్: ప్రత్యేక అలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి


పిఠాపురంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేక అలంకారం


గొల్లప్రోలు మండలం దుర్గాడలో ప్రత్యేక అలంకారంలో కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

ఆంజనేయరెడ్డికి ఇన్‌స్పైర్ నేషనల్ అవార్డు


ఆంజనేయరెడ్డికి అవార్డును అందిస్తున్న రాయపాటి శైలజ, సోము వీర్రాజు

సర్పవరం జంక్షన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రెండున్నర దశాబ్దాలుగా నిరంతరం ప్రయాణికుల దాహార్తిని తీరుస్తున్న రమణయ్యపేట ఏపీఐఐసీకి చెందిన స్వచ్ఛంద సేవకుడు అనపాల ఆంజనేయరెడ్డి ఇన్‌స్పైర్ నేషనల్ అవార్డు లభించింది. విజయవాడ ఐలాపురం హోటల్లో పాన్ ఇండియా సోషల్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు అద్దంకి రాజా ఆధ్వర్యంలో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో ఆంజనేయరెడ్డికి ఇన్‌స్పైర్ నేషనల్ అవార్డును రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు అందించి సత్కరించారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ

కార్పొరేషన్(కాకినాడ), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రెడ్‌క్రాస్ సొసైటీ కాకినాడ జిల్లా శాఖ మహిళా శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో వివాహాది శుభకార్యాల్లో వధువులకు, మహిళలకు శారీ కట్టడం, ప్రీ ఫోల్డ్ విధానం నేర్పించడానికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యూటీ అండ్ హెయిర్ సైన్సెస్ సహకారంతో మహిళలకు 3రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అకౌంట్స్ ఆఫీసర్ ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న మొదటి 50మంది మహిళలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి కలిగినవారు 08842371409, 7671940992లో సంప్రదించాలన్నారు.

గడ్డివాము దగ్ధం

కొత్తపల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నాగులాపల్లిలో గడ్డివాము దగ్ధమై రూ.60 వేల నష్టం వాటిల్లింది. తమిలిశెట్టి శేషారెడ్డికి గడ్డివాము బుధవారం మధ్యాహ్నం దగ్ధమైందని సహచర రైతులు గుర్తించి పిఠాపురం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక అధికారి డీవీకే రాజు సిబ్బందితో నాగులాపల్లి చేరుకుని మంటలను ఆపే చర్యలు చేపట్టారు. 10 ఎకరాల గడ్డివాము మంటల్లో కాలిపోయిందని సుమారు రూ.60 వేలు నష్టం ఉంటుందని శేషారెడ్డి తెలిపారు.

బోట్‌క్లబ్ పార్కులో దయాగుణం బాక్స్ ప్రారంభం

సర్పవరం జంక్షన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక బోట్‌క్లబ్ పార్కులో రిషి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో లయన్స్ క్లబ్ కాకినాడ స్టార్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దయాగుణం బాక్స్‌ని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇంట్లో వాడకుండా వదిలేసిన దుస్తులు, బొమ్మలు తదితర ఇతర వస్తు పరికరాలను తీసుకొచ్చి బాక్స్‌లో వేయాలన్నారు. వీటిని అవసరమైన నిరుపేదలకు అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన క్లబ్ సభ్యులను అభినందనీయులన్నారు. జోన్ చైర్మన్ రామచంద్రన్, వడ్డాది మూర్తి, నాగిని, డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, వాకర్స్ సంఘం అధ్యక్షులు అడబాల రత్నప్రసాదరావు, ఓం నమశ్శివాయ, దాసరి శ్రీధర్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

వేంకటేశ్వరాలయంలో ప్రత్యేక అభిషేకాలు


పూజల్లో పాల్గొన్న మెర్ల దంపతులు

కార్పొరేషన్(కాకినాడ), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కాకినాడ సాంబమూర్తి నగర్‌లోని శ్రీ పద్మావతి గోదాసమేత వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవాకం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని కాకినాడ సీపోర్ట్స్ లిమిటెడ్(కెఎస్‌పిఎల్) సీఈవో మెర్ల మురళీధర్-కృష్ణవేణి దంపతులు కుటుంబ సమేతంగా స్వామివారి మూలవిరాట్‌కు అభిషేకాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, అన్నవరం ట్రస్ట్ బోర్డు పాలకమండలి మాజీ సభ్యులు కర్రి బామిరెడ్డి పాల్గొన్నారు.

సెమీక్రిస్మస్ వేడుకలు

పిఠాపురం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆంధ్రా బాప్టిస్టు సెంటినరీ చర్చిలో సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. అమెరికాలోని డల్లాస్ థియోలాజికల్ సెమినరీకి చెందిన పాస్టర్ ముత్యాల తిమోతీ వాక్యోపదేశం చేశారు. క్రైస్తవులు పాల్గొన్నారు.


చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమం

దేశ పౌరులకు రక్షణగా రాజ్యాంగం

● కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు ● ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

కాకినాడ సిటీ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): సార్వభౌమ, లౌకిక ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగంగా బాబాసాహెబ్ అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగం దేశ పౌరులకు రక్షణగా నిలిచిందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం రేచెర్లపేటలో కొండబాబు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య శక్తికి, దేశ ఐక్యతకు కవచం వంటిదన్నారు. 1949 నవంబర్ 26న ఆమోదించబడి నేటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, నాయకులు బూరిగ ఆశీర్వాదం, ఎండీ ఖాన్, అంబటి చిన్న, పలివెల రవి, బంగారు సత్తిబాబు, దొర్ల చిట్టిబాబు, కోలా ఎల్లారావు, బుంగా నాగరాజు, సాదే సత్తిబాబు పాల్గొన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వసి నివాళులర్పించారు. సాహితి స్రవంతి కాకినాడ నగర అధ్యక్షుడు మార్ని జానకిరామ్ చౌదరి, ఉప గ్రంథాలయాధికారి కె. కిషోర్, సీనియర్ అసిస్టెంట్ ఎం.శ్రావ్య పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు చెక్కా నూకరాజుల ఆధ్వర్యంలో కాకినాడలో రాజ్యాంగ పీఠికలోని అంశాలను చదివి వినిపించారు. ఏఐసీసీ పరిశీలకుడు ఆలీ మేధి జిల్లా, నగర అధ్యక్షులతో కలిసి ఇంద్రపాలెం వంతెన వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి దాట్ల గాంధీరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు దవులూరి ధనకోటి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మొయ్యేటి సూర్యప్రకాష్, జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు తాళ్లూరి రాజు, సిటీ మహిళా అధ్యక్షురాలు బత్తుల లలిత నాయకులు పాల్గొన్నారు. జగన్నాధపురం 19వ డివిజన్ గోలీలపేట ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకుల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూరిపాక వాసుదేవరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి పసుపులేటి చిన్నిబాబు, ఎమ్మెస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పలివెల నవీన్ మాట్లాడారు. అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

కార్పొరేషన్(కాకినాడ) (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగం ప్రతిఒక్కరికీ మార్గదర్శకమని ఇంచార్జ్ కమిషనర్ ఎన్‌వివి సత్యనారాయణ అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ వివరించారు. భారత రాజ్యాంగ ప్రవేశికను అందరితో చదివించారు. ఏపీఎస్‌జీఆర్‌ఈ అసోసియేషన్ జిల్లా సంఘ అధ్యక్షులు కె.పద్మనాభం అధ్యక్షతన కాకినాడ పెన్షనర్స్ భవన్‌లో వేడుకలు నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులర్పించారు. సంఘ కార్యదర్శి టి.నూకరాజు రాజ్యాంగ ప్రవేశిక అందరి సభ్యులతో చదివించి గొప్పతనాన్ని వివరించారు.

జేఎన్టీయూకే (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజాస్వామ్యదేశంగా అవతరించిన మనదేశానికి దిక్సూచి భారత రాజ్యాంగమని జేఎన్టీయూకే ఉపకులపతి ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్ అన్నారు. వర్సిటీ ప్రాంగణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహానికి వీసీ, రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు, అధికారులు పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రతీ ఒక్కరితోనూ భారత రాజ్యాంగ పీఠికను చదివింపజేసి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్,విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దాపురం (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కె.శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జ్యోతి రాణి తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగం ద్వారా ప్రజలకు హక్కులతో పాటు బాధ్యతలు కల్పించిందని 12వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి తెలిపారు. పిఠాపురం కోర్టుల ప్రాంగణంలో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేరుగు రాజారావు, పీపీ బత్తిన లక్ష్మణదొర, ఏజీపీ పీపీ ఎస్ఆర్ మూర్తి పాల్గొన్నారు. పిఠాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో అంబేడ్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుభాషిణి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రథాలపేట సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి ఎస్ఎఫ్ఐ నాయకులు, అంబేడ్కర్ యువజన సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గొల్లప్రోలు రూరల్ (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్, ఇతర మహనీయుల విగ్రహాలకు ఎంపీడీవో సెలట్‌రాజు, ఈవోపీఆర్డీ కుమార్ తదితరులు పూలమలులు వేసి నివాళులు అర్పించారు.

సామర్లకోట (ఆంధ్రజ్యోతి): సామర్లకోట తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చంద్రశేఖరరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కరక హిమమహేశ్వరి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీవిద్య, రైల్వేస్టేషన్‌లో సూపరింటెండెంట్ రమేష్, అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొత్తపల్లి (ఆంధ్రజ్యోతి): వాకతిప్ప యండపల్లి జంక్షన్‌లో డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు రావు చిన్నారావు, మండలాధ్యక్షుడు ఆనాల సుదర్శన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

తాళ్లరేవు (ఆంధ్రజ్యోతి): మండల ప్రజాపరిషత్ ఆవరణ, సామాజిక ఆసుపత్రి, అంబేడ్కర్ భవన ప్రాంగణంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు దళితనేతలు, దళిత ఎంప్లాయ్‌లు పూలమాలలతో నివాళిలు అర్పించి ప్రతిజ్ఞలు చేశారు.

కరప (ఆంధ్రజ్యోతి): వేళంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వాణి ఆధ్వర్యంలో సర్పంచ్ సవిలే నీలిమారాజేష్ నేతృత్వంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా పోటీల్లో విజేతలకు మెడల్స్ కాంపిటేటివ్ పుస్తకాలు, పోనుగుమట్ల విష్ణుమూర్తి రాసిన మనం మన రాజ్యాంగం పుస్తకాలను బహూకరించారు. పంచాయతీ కార్యదర్శి పినిశెట్టి వీరభద్రరావు, పట్టా కృపారావు పాల్గొన్నాయి.


కాకినాడలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొండబాబు


కాకినాడలో ఇంద్రపాలెం వంతెన వద్ద అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి దృశ్యం




జేఎన్టీయూకేలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న వీసీ, కార్పొరేషన్: ప్రతిజ్ఞ చేస్తున్న కమిషనర్ సత్యనారాయణ, అధికారులు

టిడ్కో లబ్ధిదారులకు రుణాల మంజూరు

మెప్మా పీడీ ప్రియంవద


మాట్లాడుతున్న మెప్మా పీడీ ప్రియంవద

పిఠాపురం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): టిడ్కో అపార్ట్‌మెంట్లు మంజూరై ఇంకా రుణాలు పొందని లబ్ధిదారులకు ఈజీ హోమ్ లోన్స్ ద్వారా ఇచ్చేందుకు చర్యలు చేపట్టినట్లు మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ప్రియంవద తెలిపారు. పిఠాపురం పురపాలకసంఘ కార్యాలయంలో బుధవారం టిడ్కో లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పిఠాపురంలో రుణాలు పొందకుండా ఇంకా 195మంది లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. వీరు 28 వరకూ మున్సిపల్ కౌన్సిల్‌హాలులో అందుబాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనరు పి.రాజు, టిడ్కో డీఈఈ ప్రసాద్, సీఎల్‌టీసీ రత్న, ఈజీ హోమ్ లోన్స్ మేనేజరు ప్రసాద్, మెప్మా సీఎంవో వెంకటలక్ష్మి తదితరులు ఉన్నారు.

డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన కమిషనర్

కార్పొరేషన్ (కాకినాడ), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): సంజయ్‌నగర్‌లో డంపింగ్ యార్డ్‌ను బుధవారం ఉదయం నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి సత్యనారాయణ పరిశీలించారు. సంబంధిత అధికారులు అందించిన వివరాలపై ఆరా తీశారు. కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్‌తో కలిసి డంపింగ్ యార్డ్‌లో ఏర్పడిన సేంద్రియ ఎరువుల వివరాలను వివరించారు. సేకరించిన సేంద్రియ ఎరువులను తక్షణమే తరలించి డంపింగ్ యార్డ్‌లో ఖాళీ స్థలం అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. తద్వారా నగరంలోని చెత్తను సక్రమంగా నిల్వ చేసేందుకు అనుకూలత ఏర్పడుతుందని సూచించారు. తర్వాత సంజయ్ నగర్ నుంచి పోర్ట్ పోలీస్ స్టేషన్ వరకు ప్రతిపాదించిన సీసీ రోడ్డు నిర్మాణ పనుల వివరాలను డీఈ ఆదినారాయణ కమిషనర్‌కు సమర్పించారు. కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ నగరంలోని డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వత పరిష్కారం చేసే దిశగా చర్యలు వేగవంతం చేస్తామని తెలిపారు. కమిషనర్ వెంట డీఈ ఆదినారాయణ, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు తదితరులు ఉన్నారు.

ఉద్యోగ సంఘాల బలోపేతానికి కృషి

తాళ్లరేవు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగసంఘాల బోలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కామరాజు అన్నారు. బుధవారం తాళ్లరేవు అంబేడ్కర్ భవనంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు పంతగడ సూర్యనారాయణ అధ్యక్షతన ఆత్మీయ కలయిక నిర్వహించారు. ఎంఈవో మంగాయమ్మ, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ నేతలు శామ్యూల్, కిషోర్, అప్పారావు, సత్యనారాయణ, ప్రసాద్, సీఆర్పీలు, నాగేశ్వరరావు తదితరులున్నారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

పలుచోట్ల రైతన్నా మీకోసం కార్యక్రమాలు

కాకినాడ రూరల్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రూరల్ మండలం రేపూరులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ రైతులకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. ఎంపీ మాట్లాడుతూ సాంకేతిక విజ్ఞానంద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులకు దిశానిర్దేశం చేసేందుకు కృషిచేస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌ను అభినందించారు. రైతుల సమస్యలు తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేస్తున్న సేవల కరపత్రాలను అందజేశారు. ఎంపీపీ అనంతలక్ష్మీ, కూటమి నాయకులు శిరంగు శ్రీనివాసరావు, పాండ్రంకిరాజు, పెంకే శ్రీనివాసబాబా, కటకంశెట్టి బాబీ, ఎంపీడీవో సతీష్, ఏవో సత్యనారాయణ, నక్కాశ్రీను, తోటవేణు, గోవిందు, బుజ్జి నాగచక్రం, శ్రీరాములు, రైతులు పాల్గొన్నారు.

పెద్దాపురంలో...

పెద్దాపురం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పట్టణంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పీఎం కిసాన్..అన్నదాత సుఖీభవ రెండో విడత ఆర్థిక సహాయం విడుదల కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ హామీనీ నెరవేరుస్తుందని, రాష్ట్రంలో నిధులు లేకపోయినా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంపుదల, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు కూటమి నేతలు పాల్గొన్నారు. అలాగే స్థానిక నీటిపారుదల శాఖకు చెందిన స్థలంలో నిర్మించిన గోశాలను ఆయన ప్రారంభించారు.

సామర్లకోటలో..

సామర్లకోట, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రానున్న ఐదేళ్లలో రైతులందరూ వ్యవసాయంలో అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం నిర్ధేశించిన పంచసూత్రాలు అమలుకు ప్రతీరైతు కృషిచేయాలని జిల్లా వ్యవసాయాధికారి ఎన్.విజయకుమార్ పేర్కొన్నారు. రైతన్నా మీకోసంలో భాగంగా సామర్లకోట మండలం అచ్చంపేటలో రైతులతో మాట్లాడారు. కాకినాడ ఏడీఏ కె.దుర్గాలక్ష్మి, మండల వ్యవసాయాధికారి వి.మురళీధర్, అచ్చంపేట పీఏసీఎస్ చైర్మన్ అడ్డాల వెంకన్నబాబు, బండి వీరభద్రరావు, వీఏఏ నవాజ్ పాల్గొన్నారు.




కాకినాడరూరల్: బ్రోచర్‌ను అందజేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, పెద్దాపురంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజప్ప

మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

గండేపల్లి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆదిత్య యూనివర్శిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ఆయన యూనివర్శిటీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆదిత్య ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎస్.సతీష్‌రెడ్డి, వైస్ ఛాన్సలర్లు శ్రీనివాసరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • రాజవొమ్మంగి • అడ్డతీగల • వై రామవరం • గంగవరం • దేవీపట్నం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

రంపచోడవరం, నవంబర్ 26(ఆంధ్రజ్యోతి):రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను స్మరించుకుంటూ, రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని ఐటీడీఏ పీవో స్మరణ్ రాజ్ అన్నారు. బుధవారం ఐటీడీఏ కార్యాలయంలో 76వ రాజ్యాంగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. పీవో, ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత ఏపీవో(జీ) డీఎన్వీ రమణ వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ మంగా బొజ్జయ్య, డీఈవో వై.మల్లేశ్వరరావు, ఏడీఎంహెచ్‌వో సరిత, పీహెచ్‌వో దేవదానం, ఎస్‌వో మార్తమ్మ, ఎంపీడీవోలు ప్రసాద్, వై.రాజు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

వై.రామవరం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): తోటకూరపాలెం కేజీబీవీ పాఠశాలలో బుధవారం రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె.వి.వి.లక్ష్మి ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే వై.రామవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ రంపచోడవరం ఇన్‌చార్జి డాక్టర్ కోదండ వాసవి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ తోట శ్రీనివాస్, అధ్యాపకులు కొప్పిశెట్టి దొరబాబు, గొర్ల పాపారావు, నేమాల శ్రీనివాసరావు, మహమ్మద్ రఫీజ, ముప్పన త్రినేత్రకుమారి, కంటు శివయ్య, పల్లేటి చంద్రశేఖర్, మాణిక్యం, అబ్బులు పాల్గొన్నారు.

మోతుగూడెం, (ఆంధ్రజ్యోతి): మోతుగూడెంలో చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిగింది. సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ కేవీ రాజారావు ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ 2015 నుంచి ఏటా నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఈఈలు బి.బాలకృష్ణ, వీవీఎస్ వరప్రసాద్, నాగ శ్రీనివాస్, ఎస్ఏవో వీ ప్రసాద్, ఇంజనీర్స్, అకౌంట్స్ స్టాఫ్, సెక్యూరిటీ స్టాఫ్, ఓఅండ్ఎం విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి వేడుకలు

మోతుగూడెం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): వై.రామవరం మండలం బొడ్డగండి, డొంకరాయి గ్రామాల్లో బుధవారం సుబ్రహ్మణ్యం షష్ఠి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డొంకరాయి కోదండ రామాలయం నుంచి మహిళలు 101కలశాలతో జలాలనుఊరేగింపుగా కుమారస్వామి ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఆ జలాలతో సుబ్రహ్మణ్యస్వామికి జలాభిషేకం చేశారు. అనంతరం స్వామివారికి పుష్పాభిషేకం చేశారు. కార్యక్రమంలో డొంకరాయి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వై.రామవరం, (ఆంధ్రజ్యోతి): వై.రామవరం నాగమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవ నిర్వాహకుల ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు.

దేవీపట్నం, (ఆంధ్రజ్యోతి): ఫజిల్లాబాద్ గ్రామంలో వేంచేసియున్న శ్రీవల్లీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవాలను ఆలయకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. 5వేలమంది భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు ఎస్ఐ షరీఫ్ సిబ్బందితో బందోబస్త్ నిర్వహించారు.

ఏపీఐఐసీ డైరెక్టర్‌గా పెద్దిరాజు ప్రమాణ స్వీకారం

రాజవొమ్మంగి నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలానికి చెందిన గొల్లపూడి పెద్దిరాజు బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్‌గా విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం ఆయన లబ్బర్తి ఎంపీటీసీగా, టీడీపీ మండలాధ్యక్షుడుగా వ్యవహరిస్తున్నారు. పెద్దిరాజు ప్రమాణ స్వీకారానికి మండలం నుంచి అధికసంఖ్యలో టీడీపీ శ్రేణులు తరలివెళ్లారు.

పలువురికి డాక్టరేట్ ప్రదానం

అడ్డతీగల, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ చైర్మన్, ఫౌండర్ డాక్టర్ ముజాహిద్, షోయబ్ ఆధ్వర్యంలో విశాఖపట్నం ది పార్క్ హోటల్‌లో డాక్టరేట్ అవార్డుల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అమెరికన్ యూనివర్సిటీ డైరెక్టర్ మధుర సింగ్, వైస్ చాన్సలర్ ఫాతిమా, జాకబ్ చేతులు మీదుగా రాయపల్లికి చెందిన జాలారి వీరభద్రరావు, అడ్డతీగలకు చెందిన బొండ్ల వరప్రసాద్, తిమ్మాపురానికి చెందిన బాదా మోహనరావుకు డాక్టరేట్‌ను అందజేశారు. కొంతకాలంగా చేస్తున్న సేవలను గుర్తించి డాక్టరేట్ అందించారు.



జిల్లా హామీని నెరవేర్చిన సీఎం చంద్రబాబు

ఎటపాక, నవంబరు26(ఆంధ్రజ్యోతి): పోలవరం ముంపు మండలాల పర్యటన, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు నెరవే ర్చారని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు పేర్కొ న్నారు. పాలనా పరంగా సౌకర్యం కోసం రంపచోడవరం జిల్లాను ప్రకటిం చారని టీడీపీ సీనియర్ నాయకుడు ముప్పా శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. గిరిజన కొత్త జిల్లా ఏర్పాటుపై న్యాయవాది విజ్జగిరి రవితేజ హర్షం వ్యక్తం చేశారు. రంపచోడవరంలో జిల్లా కోర్టు, చింతూరులో జేఎఫ్‌సీఎం కోర్టును ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

ఎటపాక ఎంపీడీవోగా విజయదత్తు

ఎటపాక, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఎటపాక ఎంపీడీవోగా ఎల్.విజయదత్తు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఏవో నాగమణి ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు చేపట్టారు. కుప్పంలో దత్తు డిప్యూటీ ఎంపీడీవో పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు.

కూటమి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట

ఎటపాక, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని టీడీపీ మండలాధ్యక్షుడు బొల్లా పుల్లయ్య పేర్కొన్నారు. బుధవారం అచ్చుతాపురం గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఎం చంద్రబాబు పేర్కొన్న అంశాల కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏవో రమేష్, టీడీపీ నాయకులు దానే రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

రంపచోడవరం, నవంబర్ 26(ఆంధ్రజ్యోతి): రంపచోడవరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షుడు శతక బుల్లిబాబు అన్నారు. బుధవారం స్థానిక ఆర్య రిసార్ట్‌లో ఏఐసీసీ ఆదేశాలతో ఏఐసీసీ అబ్జర్వర్ దెబోసిస్ పట్నాయక్ అధ్యక్షతన మండలాధ్యక్షులు, జిల్లాకోఆర్డినేటర్ల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా పట్నాయక్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీకీ పూర్వవైభవం రానుందని, దేశ భవిష్యత్తుకు ఆయన బలమైన నాయకుడన్నారు. రంపచోడవరం మండలాధ్యక్షుడిగా నక్కబాల శివరామకృష్ణ, అడ్డతీగల మండలాధ్యక్షుడిగా ఎస్.దుర్గా ప్రసాద్‌లకు నియామక పత్రాలు అందజేశారు. నియోజకవర్గ అసెంబ్లీ కోర్డినేటర్ పల్లాల రామలక్ష్మి, పీసీసీ డెలిగేట్ దంగేటి సత్తిబాబు, జిల్లాఉపాధ్యక్షుడు సీహెచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

పోలవరం జిల్లా ఏర్పాటుపై హర్షం

వీఆర్‌పురం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి) రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుపై టీడీపీ మండల నాయకులు హర్షం వ్యక్తం చేసారు. రేఖపల్లిలోని టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకంచేశారు. జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, మాజీ మండల అధ్యక్షుడు జె.మల్లికార్జున్, మండల కార్యదర్శి పాయం రామా రావు, సొసైటీ చైర్మన్ గొంది చంద్రయ్య, వాళ్ల వెంకటేశ్వరరెడ్డి, సవలం రాజు, ముత్యాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రంపచోడవరం, నవంబర్ 26 (ఆంధ్రజ్యోతి): పెదపాడు, రంప చెరువుపాలెం గ్రామాల్లో రూ.24లక్షలతో మంజూరైన అంగన్వాడీ భవనాలకు బుధవారం కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. డీఈ చైతన్య సర్పంచ్ వడగల ప్రసాద్, కూటమినాయకులు అడబాల బాపిరాజు, కె.నాగన్నదొర, కారం సింహాచలం, అన్నిక అప్పారావు, ముర్ల అన్నవరం, కోడె రవి పాల్గొన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

సుబ్రహ్మణ్యేశ్వరా..పాహిమాం



ఏలేశ్వరంలో ప్రత్యేక అలంకరణలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారు

ఏలేశ్వరం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం వల్లీదేవసేన సమేత సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక సాయిబాబా మెట్ట వద్ద ఆలయ ప్రధాన అర్చకులు అయిలూరి సాయి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. అదే విధంగా రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి కోడూరి మహేష్, వేంకటేష్ పూజలు నిర్వహించారు.

కిర్లంపూడి, (ఆంధ్రజ్యోతి): మండలంలో సుబ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకుని ఆయా గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చిల్లంగి, రామచంద్రపురం, కృష్ణవరం గ్రామాల్లో ఉన్న సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల్లో భక్తులు బుధవారం తెల్లవారు జాము నుంచే స్వామివారిని దర్శించుకున్నారు. చిల్లంగి సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త కింతాడ సన్యాసిరావు ఆధ్వర్యంలో గణపతిపూజ, పవిత్ర గంగా జలాలతో అభిషేకాలు చేశారు.

18 అడుగుల విగ్రహావిష్కరణ

గండేపల్లి, (ఆంధ్రజ్యోతి): తాళ్లూరు నుంచి ఉప్పలపాడు వెళ్లే మార్గంలో పోలవరం కాలువ గట్టు పక్కన శ్రీవల్లీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి 18 అడుగల విగ్రహావిష్కరణ, శిలామూర్తి ప్రతిష్టను యనమదల నాగేశ్వర రావు, పద్మ దంపతులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోర్పు సాయితేజ, కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల మోహనరావు, భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, పుష్కర చైర్మన్ అడబాల భాస్కరరావు, పాలచర్ల మంగారావు, కందుల వీరబాబు తదితరులు ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు మేలు

శంఖవరం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు మేలని వ్యవసాయాదికారి పి.గాంధీ తెలిపారు. రైతన్నా... మీకోసం కార్యక్రమంలో భాగంగా గౌరంపేట, మండపం, శంఖవరం గ్రామాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించి రైతులకు కరపత్రాలు అందించారు. నీటిని ఆదా చేసి ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా లాభం పొందవచ్చునని, ఆరోగ్యకరమైన పంట ప్రకృతి వ్యవసాయం ద్వారానే సాధ్యమన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

రౌతులపూడి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రౌతులపూడి శివాలయంలో గల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్ఠిని పురస్కరించుకుని పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. పూజారి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు.



మురారిలో ధాన్యం డ్రయర్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ సానా సతీష్, ఎమ్మెల్యే నెహ్రూ, టీడీపీ అధ్యక్షుడు నవీన్

అన్నదాతల అభివృద్ధికి కూటమి పెద్దపీట

గండేపల్లి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మురారి గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు గరిమెళ్ళ శ్రీనివాస్ పర్యవేక్షణలో రైతన్నా మీకోసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టీడీపీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ముందుగా ఇంటింటికి వెళ్లి రైతన్నా మీకోసం కరపత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎంపీ సానా సతీష్, జ్యోతుల నవీన్ చేతుల మీదుగా ధాన్యం డ్రయర్ ప్రారంభించారు. కార్యక్రమంలో అడపా భరత్, తోట నవీన్, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, ఎస్వీఎస్ అప్పలరాజు తదితరులతో పాటు గండేపల్లి ఎండీఓ హరికృష్ణ, సత్యారెడ్డి, ఏవోలు లక్ష్మి, నరసింహ ఉద్యానశాఖ అధికారిని శ్రీవల్లి అధికారులు పాల్గొన్నారు.



గోవిందపురంలో నూతన సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

నూతన సచివాలయం ప్రారంభం

జగ్గంపేట రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): గోవిందపురం గ్రామంలో నిర్మించిన సచివాలయ భవనాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ బుధవారం ప్రారంభించారు. గోవిందపురం గ్రామ సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సచివాలయాల ద్వారా పరిపాలన సౌలభ్యం మరింత సులభవంతం అయిందన్నారు. గోవిందపురం గ్రామానికి చెందిన ఆయుర్వేద వైద్యుడు రవి వర్మతో గ్రామాభివృద్ధి పై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యేని, రవివర్మని ఇటీవల పార్టీ పదవులు పొందిన నాయకులను గ్రామస్తులు సత్కరించారు.కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, పైడిపాల సూరిబాబు, అడపా తాతాజీ, వెలిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.


పీహెచ్‌సీ భవన నిర్మాణానికి శ్రీకారం

ఏలేశ్వరం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి పేర్కొన్నారు. బుధవారం జె.అన్నవరం గ్రామంలో నాడు-నేడు నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణానికి ఎంపీపీ బుజ్జి, టీడీపీ నాయకులు భూమిపూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. సర్పంచ్ బి.మణి, టీడీపీ మండల అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, ఎంపీటీసీ సభ్యులు పసల సూరిబాబు, నాయకులు అల్కార్ రాజు, కాలారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్‌లో ఇరుక్కున్న ఉద్యోగిని రక్షించిన వర్కర్లు

తుని రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): తునిలో ఇటీవల ప్రారంభమైన ఒక ఎలక్ట్రానిక్ షోరూంలో లిఫ్ట్ సాంకేతిక లోపానికి గురైంది. షోరూంలో పని చేస్తున్న ఉద్యోగి లిఫ్ట్‌లో పైనుంచి కిందకు వస్తున్న తరుణంలో లిఫ్ట్ ఒక్కసారిగా మధ్యలో నిలిచిపోయింది. అందులో ఉండిపోయిన ఉద్యోగి గంటన్నరపాటు నరక యాతన అనుభవించారు. కేకలు వేయడంతో సమీపంలో ఉన్న సిబ్బంది వచ్చి లిఫ్ట్‌ను తెరిచే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. దీంతో లిఫ్ట్ రిపేర్ వర్కర్లు ఆ ప్రాంతానికి చేరుకుని లిఫ్ట్ తెరిచే ప్రయత్నం చేయగా ఫలితం లేకపోవడంతో లిఫ్ట్‌ను గ్యాస్ కట్టర్‌లతో కట్ చేసి బయటకు తీశారు. అనంతరం ఆయన్ను ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో కోలుకున్నట్టు షోరూం నిర్వాహకులు తెలిపారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం



రౌతులపూడి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): దేశానికి అన్నదాత సేవలు చాలా అవసరమని, ఆరుగాలం శ్రమిస్తూ మనవాళికి పటిడన్నం పెడుతున్న రైతులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎంపీ సానా సతీష్‌బాబు, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా అన్నారు. మూలగపూడిలో రైతుసేవలో.. మన ప్రభుత్వం, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలపై టీడీపీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ తమరాల సత్యనారాయణ, కత్తిపూడి సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళితో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ తదితర పథకాలను వివరించారు.

అన్నదాతలకు మద్దతుగా 50ట్రాక్టర్లతో భారీ ర్యాలీ: అన్నదాతలకు మద్దతుగా 50ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ, సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి ఆధ్వర్యంలో గ్రామ వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ట్రాక్టర్‌ను నడిపారు. ఎంపీ సానా సతీష్‌బాబు, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా ట్రాక్టర్‌పై కూర్చుని గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అభివాదం చేశారు. రహదారులు పసుపుమయంగా మారాయి. కార్యకర్తలు కూటమి ప్రభుత్వానికి జేజేలు పలికారు. మహిళలు హారతులు ఇచ్చారు. బ్యాండ్‌మేళాలు, బాణసంచా నడుమ ఎంపీ, ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.



జగ్గంపేటలో విద్యార్థులతో ప్రమాణం చేయిస్తున్న దృశ్యం



తుని రూరల్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఘనంగా భారత రాజ్యాంగ వేడుకలు

జగ్గంపేట, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సీహెచ్ బాలరాజు అధ్యక్షత వహించగా ఐక్యూఏసీకో ఆర్డినేటర్ డాక్టర్ పీవీవీ సత్యనారాయణ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడారు. అనంతరం వారితో రాజ్యాంగ ప్రమాణం చేయించారు ఐక్యూఏసీ కోఆర్డినేటర్ సత్యనారాయణ, డి.సత్యలత, మల్లికార్జునశర్మ, గోపాలకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తుని రూరల్, (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తుని ఎంపీడీవో కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎంపీపీ బొప్పన రాము హాజరయ్యారు.

ఏలేశ్వరం (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని ఎంఈవో బి.అబ్బాయి పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేడ్కర్ గురుకుల కళాశాల ఆవరణలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శించిన మాక్ అసెంబ్లీని విద్యార్థులు టీవీలో వీక్షించారు. అధ్యాపకులు విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు ఎంఈవో బహుమతులు అందజేశారు.

తొండంగి (ఆంధ్రజ్యోతి): మండలంలో రాజ్యాంగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో మాక్ అసెంబ్లీని విద్యార్థులకు చూపించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు.

గండేపల్లి (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఎంపీడీవో హరికృష్ణ సత్యరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో ఐఎస్ శ్రీనివాస్, ఏపీవో కృష్ణంరాజు, టీఏ శ్రీను, సిబ్బంది తదితరులు రాజ్యాంగ ప్రతిజ్ఞ చేపట్టారు.

ఆదిత్యలో..

గండేపల్లి (ఆంధ్రజ్యోతి): సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి నివాళులర్పించారు.

ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన

గండేపల్లి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): గండేపల్లి నుంచి సింగరంపాలెం వెళ్లే రహదారి పక్కన శివ పార్వతినగర్ రాజమహేంద్ర గ్రామానికి చెందిన ప్రతిష్ఠ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ నిర్మాణం చేపట్టేందుకు బుధవారం కరస్పాండెంట్ వరలక్ష్మి దంపతులు శంకుస్థాపన నిర్వహించారు. దీనికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విచ్చేశారు. విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా యాజమాన్యం కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పోతుల మోహన్ రావు, మండల మాజీ సొసైటీ అధ్యక్షులు సీనియర్ నాయకులు పరిమి బాబు, మండల యువత అధ్యక్షుడు సుంకవల్లి రమేష్, బి.రామకృష్ణ ఎలమాటి కాశి, చాగంటి వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మృత్యుంజయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

కిర్లంపూడి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): భూపాలపట్నంలోనున్న శ్రీపర్వత వర్ధిని సమేత పంచాయితన రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఏలానదీ తీరాన బుధవారం మృత్యుంజయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త భూపాలపట్నం సర్పంచ్ వీరంరెడ్డి కాశీబాబు పర్యవేక్షణలో ఎమ్మెల్యే నెహ్రూ ఆశీస్సులతో అచ్యుతరామసుబ్రహ్మణ్యశర్మ విశేష పూజలు చేశారు. దాడి బాబ్జి, విజయలక్ష్మి కుమారులు వెంకటేష్, అశోక్, రామకృష్ణ చేతుల మీదుగా వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో వీరంరెడ్డి గంగాధర్, రామారావు బ్రదర్స్, చిల్లంగి వెంకటేశ్వరస్వామి అష్టలక్ష్మి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ ప్రకాష్‌లో క్యాంపస్ ఇంటర్వ్యూలు



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్‌ప్రకాష్

తుని రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ అయిన స్పేసెస్ డిగ్రీ కళాశాలలో హెటిరో డ్రగ్స్ ఫార్మా కంపెనీ బుధవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఈ ఇంటర్వ్యూలకు కాకినాడ, విశాఖ, అనకాపల్లి జిల్లాలకు చెందిన వివిధ కళాశాలలకు చెందిన ఫైనల్ ఇయర్ బీఎస్సీ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ విద్యార్థులు సుమారు 100 మంది హాజరయ్యారు. సంస్థ హెచ్ఆర్, ఎగ్జిక్యూటివ్ జి.రాజు మాట్లాడుతూ విద్యార్థులకు కంపెనీ విధి విధానాలపై అవగాహన కల్పించారు. పలువురిని హెటిరో డ్రగ్స్ ఫార్మ కంపెనీలో క్వాలిటీ కంట్రోల్, క్వాలిటీ ఇష్యూరెన్స్ ప్రొడెక్షన్ విభాగాల్లో నియామకం పొందగా వారికి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ.రామకృష్ణారెడ్డి హాజరుకాగా ఎంపికైన వారిని శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అధినేత సీహెచ్‌వీకే నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్ అభినందించారు.

లేబర్ కోడ్‌ను వ్యతిరేకిస్తూ అంగన్‌వాడీల ధర్నా

తొండంగి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌ను నిరశిస్తూ అంగన్వాడీ వర్కర్లు బుధవారం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ నెల 21 నుంచి లేబర్ కోడ్‌ను అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేసారు. సీఐటీయు నాయకులు కామేశ్వరి, నేమాల రాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మవిద్యాశ్రమం ప్రారంభోత్సవం



కార్యక్రమంలో మాట్లాడుతున్న స్వామీజీలు

తొండంగి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఏ కొత్తపల్లి కదంబ క్షేత్రంలో ఏర్పాటు చేసిన బ్రహ్మవిద్యాశ్రమ ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఆశ్రమ నిర్వాహకులు భూమానంద భారతి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన స్వామీజీలు పలు ఆధ్యాత్మిక అంశాలపై అనుగ్రహ భాషణ చేసారు. రాచపల్లి ఆంధ్రా అరుణాచలాశ్రమానికి చెందిన రామానంద, విశాఖపట్నానికి చెందిన విష్ణుదేవానంద, కాకినాడకు చెందిన దివ్యానంద తదితర సుమారు 20 మంది స్వామీజీలు హాజరయ్యారు. విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. పరిసర గ్రామాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి వేడుకలు



సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

ప్రత్తిపాడు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): చినశంకర్లపూడి, రాచపల్లి అరుణాచల క్షేత్రం, శరభవరం, ప్రత్తిపాడు, ధర్మవరం గ్రామాల్లో బుధవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి వేడుకలు వైభవంగా నిర్వహించారు. చినశంకర్లపూడిలో సర్పంచ్ ఏపూరి రామారావు ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయంలో సుబ్రహ్మణ్య స్వామి, అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ఠ వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరి గింది. నర్సాపురం పార్లమెంట్ పరిశీలకుడు ము దునూరి మురళీకృష్ణ రాజు, ముదునూరి సీతారామరాజు, స్థానిక ఎంపీటీసీ పిల్లా కొండలరావు తదితరులు పూజలు నిర్వహించారు. అలాగే శరభవరంలో వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పుట్ట పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శాంతి కల్యా ణం, ఉయ్యాల సేవ నిర్వహించారు. రాచపల్లి అరు ణాచల క్షేత్రంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు. ప్రత్తిపాడు, ధర్మవరంలో సుబ్రహ్మణ్యే శ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించారు.

కోటనందూరు, (ఆంధ్రజ్యోతి): మండలంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి వేడుకలు ఘనంగా జరిగాయి. కోటనందూరు, కేఏఅగ్రహారం, అల్లిపూడి, బంగారయ్యపేట, భీమవరపుకోట, బొద్దవరం గ్రామాల్లో గల శివాలయాల్లో షష్ఠి వేడుకలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శంఖవరం, (ఆంధ్రజ్యోతి): శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి షష్ఠి మహోత్సవాలు కత్తిపూడి, శంఖవరం గ్రామాల్లో వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భారీ సంఖ్యలో భక్తులు బారులు తీరి పుట్టలో పాలుపోసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కత్తిపూడి, శంఖవరం గ్రామాల్లో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కత్తిపూడిలో అడబాల వీరబాబు దంపతులు స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఈకార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత పర్వత సురేష్, బద్ది రామారావు, రహదారుల అభివృద్ధి బోర్డు డైరెక్టరు వెన్నా శివ, పార్టీ మండల అధ్యక్షుడు ఈగల దేవుళ్ళు, కీర్తి వెంకటసుభాష్, పోలం చిన్నా, కేశంగి జనార్ధన్, కంచిబోయిన శ్రీను, కొయ్యా రమణ, ఆలయ కమిటీ చైర్మన్లు గాబు గంగ, దాసరి లోవరాజు పాల్గొన్నారు.

లౌకిక వాదానికి కట్టుబడిన కాంగ్రెస్

ఏఐసీసీ పరిశీలకుడు ఆలీమేబీ

ప్రత్తిపాడు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మత సామరస్యానికి, లౌకిక వాదానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఏఐసీసీ పరిశీలకుడు ఆలీమేబీ చెప్పారు. ప్రత్తిపాడులో డీసీసీ ఉపాధ్యక్షుడు ధర్నాల కోట శ్రీను ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాదేపల్లి సత్యానందరావు నేతృత్వంలో బుధవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆలీమేబీ మాట్లాడుతూ సంఘటన్, సృజన అభయాజన్ కార్యక్రమం ద్వారా సమర్థవంతమైన డీసీసీ అధ్యక్షులను నియమించి మండల, గ్రామ, వార్డు స్థాయిల్లో పార్టీని బలోపేతం చేయడం ద్వారా 2029లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, దేశంలో అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం చెప్పారు. అంకిత భావంతో పని చేయగలనని భావించే ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి నామినేషన్లు అందజేయవచ్చన్నారు. డీసీసీ అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సంస్థాగత ఎన్నికల్లో ఉత్సాహంగా పాల్గొన్నాలన్నారు.